

ఫసిఫికా కనస్ట్రక్షన్ ఆగడాలు తట్టుకోలేక

## బాధితుల భారీ నిరసన

- మియాపూర్‌లో నేబూలా ఆవాస్ అపార్ట్మెంట్స్ ముట్టడి
- స్థానిక ఎంపి దృష్టికి తీసుకెళ్లిన వడ్డేపల్లి రాజేశ్వరరావు
- సంస్థ చేస్తున్న మోసపూరిత చర్యలను తక్షణమే నిలిపివేయాలన్నా
- ఈటెల రాజేందర్ - బాధితులకు అండగా ఉంటానని స్పష్టికరణ

వివరాలు 4లో


# DD9 వార్త

తెలుగు దినపత్రిక



DD9 వార్త & పత్రికకు
CHANNEL
ఈ క్రింద సూచించిన ప్రాంతాలకు
విలేకరులు కావలెను
కూకట్ పల్లి | పటాన్ చెరు | ఎల్ బి నగర్ | మెదక్ | చార్మినార్ | అల్వాల్ | ఖైరతాబాద్ | మోండా | బంజారాహిల్స్ | శ్రీనగర్ కాలని | మియాపూర్ | కంటోన్మెంట్ | గజ్వేల్ | హిమాయత్ నగర్ | గోల్‌నాక | శేరిలింగంపల్లి | నార్సింగ్ | వివేక్ నగర్ | కుత్బుల్లాపూర్ | పేట్ బషీరాబాద్ | నాచారం | సికింద్రాబాద్
Call: 7013974008
DD9 VARTHA



www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 25 | ఆదివారం, ఆగస్టు 31, 2025, | పేజీలు - 12 | వెల : 3/-





### కాళేశ్వరం, బిసి బిల్లుపై

## నేడు చర్చ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,ఆగస్టు 30: అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ మిగతా2లో...



### ఉత్తరాది రాష్ట్రాల్లో

## జలవిలయం

న్యూఢిల్లీ, ఆగస్టు 30:ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మిగతా2లో...

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

- ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి
- సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు 30: పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో మిగతా2లో...



### తెలంగాణ కేబినెట్

## సంచలన నిర్ణయం

- రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం
- సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

హైదరాబాద్,ఆగస్టు 30: తెలంగా ణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారం గా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. మిగతా2లో...




### రాయలసీమను రతనాల సీమగా

## మారుస్తా...

- ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా
- అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం
- పరమ సముద్రం సభలో చంద్రబాబు నాయుడు

కుప్పం, ఆగస్టు 30:రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. మిగతా2లో...

### సెప్టెంబర్ 7న అరుదైన

## బ్లడ్ మూన్



న్యూఢిల్లీ,ఆగస్టు 30: ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని మిగతా2లో...

### యూరియా కొరతపై

## బిఆర్ఎస్ డ్రామాలు


- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



హైదరాబాద్,ఆగస్టు 30: రాష్ట్రం లో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగ జారుడు రాజకీయం చేస్తోందని విమ ర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా మిగతా2లో...

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

- ఎరవుల కొరతపై విమర్శలు
- పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా
- కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి




హైదరాబాద్,ఆగస్టు 30: శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం మిగతా2లో...

### ట్రంప్ సుంకాలు

## చట్టవిరుద్ధం

- అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు




వివరాలు 2లో

### యుద్ధాన్ని ఆపి శాంతిని

## స్థాపించండి

- ప్రధాని మోదీకి జెలెన్స్కీ ఫోన్..!



వివరాలు 2లో

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

**● అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు**

**వాషింగ్టన్, ఆగస్టు 30:** డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునించింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొ న్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానిం చారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంలో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

(మొదటి పేజీ తరువాయి)

జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్‌ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయానికి సంబంధించిన షాకింగ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమ వుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమి స్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవా రు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తంగ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 ని.లు ఉంటుంది.

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను రెచ్చగొడు తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరి యా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళ నకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందో ళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి..

**● ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!**

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు.శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. 'మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి' అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్న ట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండి పడ్డారు.మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినెట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరఫున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం




పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన పక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు

## వరద తాకిడికి గురి అయ్యే గిరిజన గ్రామాల పాఠశాలల పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలి


**- తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్.**



**భద్రాచలం,ఆగస్టు30, (డిడి9 వార్త) :**రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్నందున చాలా గ్రామాలలో వరదల దాటికి గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నందున ఈపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ, వరద తాకిడికి గురి అయ్యే పాఠశాలల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శుక్రవారం నాడు రాత్రి హైదరాబాదు నుండి గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని, గురుకులం ప్రిన్సిపాల్ సెక్రటరీ సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దిలీప్ కుమార్ తో కలిసి రాష్ట్రంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఆర్ సి ఓ గురుకులం, డిటిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాలలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ మరియు వారి బాగోగులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తాకిడికి గురి అయ్యే గ్రామాలలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో చదువుతున్న పిల్లల పట్ల ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తప్పనిసరిగా ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని, వరద తాకిడికి గురి అవుతున్న గ్రామాలలో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులం కళాశాల, పాఠశాలలు ఉంటే పిల్లలను వేరే పాఠశాలలకు తరలించాలని, పాఠశాలలు కానీ వసతి గృహాలు కానీ పాతవి గనుక ఉంటే వాటిలో పిల్లలు వెళ్లకుండా చూడాలని, పాఠశాల, వసతిగృహాలు మరమ్మత్తులు మరియు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు, బాత్రూమ్ లకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి త్వరితగతిన పంపించాలని అన్నారు. ఈమధ్య ఎక్కువ శాతం గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నందున పిల్లలకు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని శుభ్రంగా ఉంచుకొని చాలా జాగ్రత్తగా వంటలు చేయాలని, హెచ్ఎం వార్డెన్, ఉపాధ్యాయులు వంట సిబ్బంది వండిన ఆహారాన్ని ముందుగా తిన్న తర్వాతనే పిల్లలకు సరఫరా చేయాలని, ఆహారం విషయంలో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తమరు సూచనలు ప్రకారము వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వరద తాకిడికి గురి అవుతున్న గ్రామాలలోనీ ఆశ్రమ పాఠశాల, గురుకులం కళాశాల, పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని,విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో సౌకర్యాలు సమకూర్చామని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పరిరక్షించేలా మెడికల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని, వరదల వలన ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సమాచారం అందించడానికి ఐటీడీఏ కార్యాలయంలో వరదల కంట్రోల్ రూమ్ తో పాటు హెల్ప్ లైన్ డిస్క్ ఏర్పాటు చేశామని, గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి చదువుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐటీడీఏ ద్వారా ప్రత్యేక అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఆర్ సి ఓ గురుకులం, ఎస్ సి ఆర్ పి లతో పర్యవేక్షణ చేయించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పిఓ మంత్రివర్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏటీడీఓ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరం తెలియజేసిన సిపిఎం.

**- గ్రామపంచాయతీ ఈవోకు వినతిపత్రం అందజేత.**



**భద్రాచలం,ఆగస్టు 30 (డిడి9 వార్త)**భద్రాచలం గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై సిపిఎం అభ్యంతరం తెలియజేస్తూ గ్రామపంచాయతీ ఈవోకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈరోజు గ్రామపంచాయతీ కార్యాలయము నందు రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పరిచి ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని ఎంపీడీవో నారాయణ ఈవో శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాను పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ 20వ వార్డు ఓటర్ల జాబితాలో అవార్డులోని ఓటర్లతో పాటు గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా చేరిన ఓట్లు అన్నింటిని 20వ వార్డులో చేర్చడం వల్ల తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశం ఉందని ఏ వార్డులో చేరిన కొత్త ఓట్లను అవార్డులోనే పొందుపరచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్రాతపూర్వకంగా తెలియజేసిన అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకొని ఓటర్ల జాబితాలో సరిచేయాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,ఎం నాగరాజు, డి కనక శ్రీ, జోన్ కన్వీనర్ డి రామకృష్ణ ఉన్నారు.

## గ్రామపంచాయతీ వ్యవస్థను ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్‌కి ప్రజలు బుద్ధి చెప్పాలి

**- బీఎస్పీ కొండా కౌశిక్"**





**భద్రాచలం,ఆగస్టు30,(డిడి9 వార్త):**చర్ల మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం చర్ల మండల కేంద్రంలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థను సర్వనాశనం చేస్తుందని ఈ చర్యలను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని విమర్శించారు గ్రామస్థాయిలో నిధులు లేక పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని పరిపాలన భారం పూర్తిగా కార్యదర్శులు అధికారులపై పడుతుందని ఆరోపించారు నిధులు లేక గ్రామంలో వర్షాకాలం అయినప్పటికీ కూడా చల్లే పరిస్థితి లేదని క్రిమిసంహారక రసాయనాలు పిచికారి చేసే పరిస్థితి లేదని పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేటువంటి పరిస్థితులు లేదని దీని అంతటికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శించారు ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేనట్టుగా ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఏమాత్రం శ్రద్ధ లేనట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు అని విమర్శించారు ప్రజా సమస్యల పరిష్కరించలేని విధంగా ఉన్నటువంటి కాంగ్రెస్ విధానాన్ని ప్రజలు గుర్తించాలని బహుజనులను రాజ్యాధికారంలోకి తీసుకురావాలని బహుజనుల అభివృద్ధి కోసం బహుజనులకు సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీఎస్పీకి అధికారం ఇవ్వడం ద్వారానే ఈ సమస్యను పరిష్కారం అవుతాయని ప్రజలు గుర్తించాలని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు తమ కోసమే ఏర్పాటైనటువంటి బీఎస్పీని ఆదరించాలని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బీఎస్పీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, చర్ల మండల కోశాధికారి ఎస్కే. జహీరుద్దీన్ భాష చర్ల సెక్టార్ కార్యదర్శి అయినవల్లి శ్రీను, పార్టీ చర్ల మండల నాయకులు చెన్నం పవన్ తదితరులు పాల్గొన్నారు

## ములుగు జిల్లాలో భారీగా పట్టుబడ్డ అక్రమ టేకు దుంగలు

**అర్ధరాత్రి అటవీశేకాధికారులు ఆపరేషన్ 20 టేకు దుంగల స్వాధీనం**
**చత్తీస్గడ్ నుంచి అక్రమంగా తరలింపు..**
**అడ్డగించి8 లక్షల విలువైన టేకు కలప స్వాధీనం**
**వాహనం సీజ్ డ్రైవర్ తో సహా ఇద్దరు పరార్**







**ములుగు,ఆగస్టు 30,(డిడి9 వార్త ):**వెంకటాపురం మండలం మొర్రివానిగూడెం గ్రామం సమీపంలో అర్ధరాత్రి ఫారెస్ట్ అధికారులు భారీ స్థాయిలో అక్రమ టేకు కలపను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో ముమ్మర తనిఖీలు నిర్వహించిన అధికారులు ఐసర్ వాహనాన్ని ఆపి పరిశీలించగా, దానిలో సుమారు 20 టేకు దుంగలు ఉన్నట్లు బయటపడింది. వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు, డ్రైవర్ సహా, చీకటి వాతావరణాన్ని ఆసరాగా తీసుకొని పరారయ్యారు.స్వాధీనం చేసుకున్న టేకు కలపను వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ కలపను చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కొత్తపల్లి అడవి ప్రాంతం నుండి అక్రమంగా తరలిస్తున్నట్టు ప్రాథమిక సమాచారం లభించింది. స్వాధీనం చేసుకున్న టేకు దుంగల విలువ సుమారు 8 లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.ఈ ఆపరేషన్లో సెక్షన్ ఆఫీసర్ వంటకాలు శ్రీనివాసరావు, వెంకటాపురం సెక్షన్ ఆఫీసర్ దేవా, బీట్ ఆఫీసర్లు లక్ష్మణ్ దాస్, దేవ పాల్గొన్నారు.ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ద్వాలియా మాట్లాడుతూ %-% "అక్రమంగా అడవులను నాశనం చేస్తూ జరుగుతున్న టేకు స్మగ్లింగ్‌పై కఠిన చర్యలు కొనసాగుతాయని ప్రజలు కూడా సమాచారం అందించడంలో సహకరించాలని తెలిపారు.

## 30 కేజీల గంజాయి పట్టివేత

**- శివం ఉపాధ్యాయ, ఐపిఎస్, ఏఎస్పీ ఏటూరునాగారం**



**ఏటూరునాగారం,ఆగస్టు 30,(డిడి 9 వార్త):**
వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30% ల గంజాయిని వాజేడు ఎస్సై మరియు వారి సిబ్బంది పట్టుకున్నారని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలియజేశారు. ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ, శనివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో వాజేడు ఎస్ఐ కి 7 గురు వ్యక్తులు,నాలుగు మోటార్ సైకిల్ పై ప్రభుత్వ నిషేధిత గంజాయి తీసుకొని వెంకటాపురం వైపు నుండి ఏటూరునాగారం వైపు వెళ్తున్నారని నమ్మదగిన సమాచారం రాగ, తనకు వచ్చిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపి వారి ఆదేశాల ప్రకారం, వాజేడు మండలం లోని మండపాక వద్ద వాజేడు ఎస్సై తన సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా శనివారం సుమారు 9.30 గంటల సమయంలో వెంకటాపురం వైపు నుండి ఏటూరునాగారం వైపు ఏడుగురు వ్యక్తులు 4 మోటార్ సైకిల్ లపై రావడం గమనించిన వాజేడు ఎస్సై మరియు వారి సిబ్బంది తో ఒక్కసారిగా రోడ్డు పైకి వచ్చి వారిని ఆపుటకు ప్రయత్నిస్తుండగా ముందున్న మోటార్ సైకిల్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొనగా, ఇది గమనించిన వెనకాల ఉన్న మూడు మోటార్ సైకిల్ ల పై ఉన్న వ్యక్తులు పోలీసులను చూసి ముందున్న మోటార్ సైకిల్ లను ఆపడం గమనించి వారి వద్ద ఉన్న బ్యాగు లని అక్కడే పడేసి వారి మోటార్ సైకిళ్లను వెనక్కి తిప్పుకొని పారిపోయారు. పట్టుబడిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వివరాలు అడగగా తోగరి విష్ణువర్ధన్, జంజీర్ల రేవంత్ , గోదావరిఖని 8 ఇంక్ లైన్ కాలనీ అని తెలిపినారు, వాజేడు ఎస్సై తర్వాత వారిద్దరిని మీ వద్ద ఉన్న బ్యాగులో ఏమున్నది మరియు పారిపోయిన మూడు మోటార్ సైకిళ్లపై వ్యక్తులు ఎవరు వారు ఇక్కడ పడేసిన బ్యాగులలో ఏమి ఉన్నాయి అని అడగగా, వారిద్దరూ వారి వద్ద ఉన్న బ్యాగులలో మరియు మిగతా మూడు మోటార్ సైకిల్ పై ఉన్నవారు పడి వేసిన బ్యాగులలో గంజాయి ఉందని అందుకే మీరు మమ్మల్ని పట్టుకోగానే వారు పారిపోయి నారు అని తెలియజేశారు నంతరం పోలీసులు వారిని విచారించగా వీరు మొత్తం ఐదుగురు స్నేహితులు మేకల మహేందర్, కొల్లి అజయ్, జంజిర్ల రోహిత్, జంజీర్ల బాలాజీ,రుత్విక్ వారికి గంజాయి తాగడం మరియు గంజాయిని తీసుకొని వచ్చి గోదావరిఖని చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కువ డబ్బులకు అమ్మే అలవాటు ఉందని మరియు అలా అమ్మగా వచ్చిన డబ్బులతో జలసాలు చేయడం మరియు గంజాయి తాగడం లాంటి అలవాట్లు ఉండి వీరందరూ కలిసి 18 వ తారీకున గోదావరిఖని 8 ఇంక్ లైన్ నుండి వారి స్నేహితుడు చెప్పిన వివరాల ప్రకారం ఒడిస్సాకు వెళ్లి అక్కడ ఒక వ్యక్తిని కలిసి అతని వద్ద నుండి లక్ష 15 వేల రూపాయలకు 30 కేజీల గంజాయి కొనుక్కుని ఐదుగురు కలిసి తిరిగి వస్తుండగా శనివారం ఉదయం వారి మోటార్ సైకిల్ లలో ఒకటి కొంచెం ప్రాబ్లం ఇవ్వగా, వారు మరొక ఇద్దరికీ ఫోన్ చేసి వీరు గంజాయి తీసుకొని వస్తున్నారని వీరి మోటార్ సైకిల్ చెడిపోయినదని వారిని రమ్మని చెప్పగా వారిద్దరూ శనివారం ఉదయం ఎనిమిదిన్నర గంటల వరకు వెంకటాపురం చేరుకొని అక్కడి నుండి ఏడుగురు కలిసి నాలుగు మోటార్ సైకిల్ పై వస్తుండగా ఇక్కడ వాజేడు ఎస్ఐ పట్టుకోవడం జరిగినది, పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు మరియు పారిపోయిన వ్యక్తుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి సుమారు 29.829 కేజీ ల గంజాయి దొరికిందని పట్టుబడిన గంజాయి విలువ సుమారు లక్షల 15 వేల రూపాయలు ఉంటుందని మరియు పారిపోయిన నేరస్తుల వివరాలు మేకల మహేందర్, అజయ్, జంజిర్ల రోహిత్, జంజిర్ల బాలాజీ మరియు ఋత్విక్ పై వారందరిది 8 ఇంక్లైన్ కాలనీ గోదావరిఖని కి చెందినవారు. వీరి పైన.ఎన్ డీపీఎస్.చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది. అదేవిధంగా పారిపోయిన నేరస్తులను పట్టుకోవడం కోసం ఒక టీం ను ఏర్పాటు చేసి పంపించడం జరుగుతుంది. సమాచారం రాగానే సత్వరంగా స్పందించి నేర స్తులను పట్టుకున్న వాజేడు పోలీసులను అభినందించడం జరిగిందనిఏటూర్‌నగరంఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు

## ఫసిఫికా కనస్ట్రక్షన్ ఆగడాలు తట్టుకోలేక

# బాధితుల భారీ నిరసన

**మియాపూర్‌లో నేబూలా ఆవాస్ అపార్ట్మెంట్స్ ముట్టడి**
**స్థానిక ఎంపి దృష్టికి తీసుకెళ్లిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**
**సంస్థ చేస్తున్న మోసపూరిత చర్యలను తక్షణమే నిలిపివేయాలన్నా ఈటెల రాజేందర్**
**బాధితులకు అండగా ఉంటానని స్పష్టికరణ**
**సమస్య పరిష్కరించేందుకు కొన్ని రోజుల గడువు కోరిన సంస్థ ప్రతినిధులు**







**శేరిలింగంపల్లి, ఆగస్టు 30,(డిడి9 వార్త ):** మియాపూర్ బొల్లారం రోడ్డులో ఫసిఫికా నిర్మాణ సంస్థ చేపట్టిన నేబూలా ఆవాస్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్స్లో 2016లోనే సుమారు 400 కుటుంబాలు ఫ్లాట్లు బుక్ చేసుకుని పూర్తి చెల్లింపులు చేశారు. అయితే నేటికీ బాధితులకు పొజిషన్ ఇవ్వకపోగా, నాణ్యత లోపాలు, పెనాల్టీల పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ అన్యాయాన్ని తట్టుకోలేక బాధితులు అపార్ట్మెంట్స్ వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. బాధితుల విజ్ఞప్తిపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అంశాన్ని స్థానిక ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అక్కడికి చేరుకొని నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ "నిర్మాణ సంస్థ చేస్తున్న మోసపూరిత చర్యలను తక్షణమే నిలిపివేయాలి. బాధితులకు న్యాయం జరిగేంత వరకు మేము అండగా ఉంటూ పోరాడతాం" అని స్పష్టం చేశారు. నిరసన ఫలితంగా నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కొన్ని రోజులు గడువు ఇవ్వాలని కోరారు. దీనితో బాధితులకు కొంత ఊరట లభించింది. తమ సమస్యలు తెలుసుకొని నిరసనలో పాల్గొన్నందుకు బాధిత కుటుంబాలు ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా (అర్బన్) కన్వీనర్ ఎస్. మల్లారెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు, నేబూలా బాధితులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూరియా అడిగినందుకు రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఈ ముఖ్యమంత్రికి తెలిసిన విద్యలు రెండే.. మూటలు మోయడం.. మాటలు మార్చడం అని హరీశ్‌రావు విమర్శించారు. యూరియా విషయంలో మొదటి నుంచి ఇప్పటిదాకా ఏం చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరతే లేదన్నారు.. ఏఐతో ఫేక్ ఫోటోలతో ప్రచారం అన్నారు. రాష్ట్రంలో రైతుల క్యూలైన్లే లేవన్నారు. తరువాత.. క్యూలో ఉన్నవాళు రైతులే కాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే లైన్‌లో నిల్చున్నారన్నారు. చివరికి యూరియా కొరత నిజమేనని ఒప్పుకున్నారు కానీ కారణం మాది కాదు కేంద్రంలోని బీజేపీదన్నారు. రష్యా ఉక్రెయిన్ వార్ వల్లే ఈ సంక్షోభం అన్నారు. యుద్ధం వల్ల కాదు.. కాంగ్రెస్ సిద్ధంగా లేకపోవడం వల్ల యూరియా సంక్షోభం అని రైతులకు అర్థమైపోయింది. రైతులపై చేయి చేసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా చేయడంలో విఫలమైన ఈ సర్కారు యావత్ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## గాలి మోటార్ల మీద తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్న సీఎం: బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి




**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డివిమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

# మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్. శాసనసభలో కేటీఆర్




**హైదరాబాద్ :** జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పట్నుంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనా థ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారం భించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో ప్రత్యేకత సంపాదించుకు బతుకమ్మ పండు గకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజ కవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహిం చారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు. గోపీనాథ్ కుటుం బానికి మారీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్



**హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను నిర్ణయించింది. వీరిద్దరి పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ.. సంబంధిత ఫైలును గవర్నర్‌కు ప్రభుత్వం పంపింది. అయితే అజారుద్దీన్ పేరును ప్రభుత్వం అనూహ్యంగా తెరపైకి తీసుకొచ్చింది. గతంలో సిఫారసు చేసిన అమేర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు చోటు లభించింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు అజారుద్దీన్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో.. ఆయనను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. కాంగ్రెస్ తరపున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో ఎవర్నీ నిలబెడుతారనే అంశంపై జోరుగా చర్చ కొనసాగుతోంది.

## అసెంబ్లీ ప్రారంభం కాబట్టి వచ్చా మళ్లీ రాను



**హైదరాబాద్ :** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సభ ప్రారంభం కాబట్టి అసెంబ్లీకి వచ్చానని. మళ్లీ రాను రానని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి హైదరాబాద్‌కు వచ్చిన ఆయన.. గన్‌పార్క్ వద్దకు చేరుకుని అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు వరద కష్టాల్లో ఉన్నారని.. వారికి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమై ందని తెలిపారు. వరద సమయంలో మనం ఉండాల్సింది ప్రజల్లో కానీ అసెంబ్లీలో కాదని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ప్రజల్లో ఉండి, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. కామారెడ్డి ప్రాంతంలో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన అనుచరులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి వారికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అందువల్లే తాను అసెంబ్లీకి మళ్లీ రానని వివరించారు. ఇక మంత్రి పదవిపైనా రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరికైనా సరే పదవి శాశ్వతం కాదని అన్నారు. మంచి వ్యక్తిత్వం, సేవ చేయాలనే గుణమే శాశ్వతమని పేర్కొన్నారు. సేవాగుణం చచ్చేవరకూ ఉంటుందని.. కానీ పదవి మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా కాకుండా ఒక వ్యక్తిగా సహాయం చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వమే అన్నీ చేయాలని అనుకుంటే సాధ్యం కాదు కదా అంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు అసెంబ్లీ వద్ద కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు బల ప్రదర్శనకు దిగారు. తమ నాయకుడికి మంత్రి పదవి ఇవ్వాలంటూ నిరసనకు దిగారు.

## కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు : రణపంగ కృష్ణ



**పెన్‌పహాడ్, ఆగస్టు 30 :** కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ తెలిపారు. శనివారం పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను పక్కనపెట్టి, కాంగ్రెస్ ఏజెంట్లకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు చెప్పారు. లింగాల - అన్నారం రోడ్డు నిర్మించాలన్నారు. మండల పరిధిలో చీదెళ్ల గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు అందివ్వాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతు చేపట్టాలన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో వార్డుల విభజన జరిపి ఎన్నికలు నిర్వహించాలన్నారు. రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి రణపంగ బుచ్చిరాములు, మాజీ ఉప సర్పంచ్ మామిడి భిక్షం గౌడ్. మాజీ వార్డు మెంబర్ రణపంగ పుల్లయ్య, లోడంగి మధు, రణపంగ అనిల్, నవనీత. సైదులు. సురేశ్ పాల్గొన్నారు.

# మీ కపట నాటకాలు ఆపండి బీఆర్ఎస్ నేతలపై మంత్రి తుమ్మల ధ్వజం



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు ఎందుకని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మీకు తెలియదా, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై మీ శాపనార్థాలు ఏంటి? అని నిలదీశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణకు యూరియా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# కుట్ర వెనకున్నది ఎవరు



**నెల్లూరు, ఆగస్టు 30:** ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందుతోంది.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు. వారంతా పాత నేరస్థులు అని నిర్ధారించారు. గతంలో పలు నేరాలకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. జగదీశ్ ఇటీవల అరెస్ట్ అయ్యి, గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడు. మిగిలిన నలుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న అంశం, కుట్ర వెనుక ఎవరున్నారనే వాటిపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ వీడియో వైరల్ అవడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. హెూంమంత్రి అనిత వెంటనే ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఫోన్ చేశారు. ప్రభుత్వం మొత్తం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కోటంరెడ్డి అనుచరులు, టీడీపీ శ్రేణులు ఆయన కార్యాలయం వద్దకి ఒక్కొక్కరిగా చేరుకుంటున్నారు.

# జగన్ ఇల్లు కట్టుకుంటే ప్యాలెస్ అదే చంద్రబాబు కడితే పూరిల్లు

**అమరావతి :** రుషికొండ భవనాలను వాడుకునేందుకు సీఎం, డిప్యూటీ సీఎం, షాడో సీఎం పోటీ పడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, షాడో సీఎం లోకేశ్ విశాఖ పర్యటనకు వచ్చి కీలకమైన వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడకపోగా.. చులకనగా మాట్లాడారని మండిపడ్డారు. రాష్ట్రంలో సున్నితమైన పరిస్థితులు ఉన్నప్పుడు.. జగన్‌ను బూచిలా చూపించడం కూటమి నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రుషికొండ కూటమి నాయకులకు టూరిస్ట్ డెస్టినేషన్‌గా మారిందని గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. వైజగ్ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అయితే.. సీఎం నివాసం కోసం టూరిజం రిసార్ట్ నిర్మాణం జరిగిందని వివరించారు. కానీ అది ఎన్నికల్లో గెలవడం నుంచి ఇప్పటిదాకా కూటమి నేతలు ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. రుషికొండ భవనాలను ఎవరు వాడుకోవాలనే దానిప చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మధ్య పోటీ నెలకొందని తెలిపారు. చంద్రబాబు హైదరాబాద్‌లో రూ.200 కోట్లతో పెద్ద భవనం కడితే అది పూరి గుడిసె, అమరావతిలో ఐదు ఎకరాల్లో కడితే అది స్కీమ్ ఇల్లు.. వైఎస్ జగన్ తాడేపల్లిలో ఇల్లు కట్టుకుంటే మాత్రం అది ప్యాలెస్ అని మండిపడ్డారు.రుషికొండ భవనాలపై ఎన్నికల ముందు కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. తాజాగా ఈ భవనాల మీద అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం జీవోలో రిసార్ట్ అని పేర్కొన్నారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రుషికొండ భవనాలను రిసార్ట్ అని పేర్కొనడాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. అది జగన్ మోహన్ రెడ్డి ప్యాలెస్ అని తప్పుడు ప్రచారం చేయడానికి రుషికొండను వాడుకున్నారని దీనితో



స్పష్టమవుతుందని తెలిపారు. అది జగన్ ప్యాలెస్ అనేది నిజమైతే, ఆ విషయాన్ని జీవోలో ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయ డానికి రుషికొండలో పవన్ కల్యాణ్ డ్రామాకు తెరలేపారని విమర్శించారు.అమరావతిలో రూ.5వేల కోట్లు పెట్టి తాత్కాలిక భవనాలు కట్టిన చరిత్ర టీడీపీది అని గుడివాడ అమర్‌నాథ్ సెటైర్లు వేశారు. పవన్ కల్యాణ్ పర్యటనకు వెళ్లినప్పుడు పీఓపీ స్లాబ్ కూలినట్లుగా ఉన్న ఫొటోలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫొటోలు చూస్తుంటే అది పడిపోయినట్లుగా లేదని.. కట్ చేసినట్లుగా స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. రుషి కొండ తరహాలోనే అమరావతిలో కూడా పవన్ కల్యాణ్ ఫొటో షూట్ పెడితే అసలు బండారం బయటపడుతుందని వ్యాఖ్యా నించారు. చంద్రబాబు కట్టిన తాత్కాలిక సచివాలయం చిన్నపాటి వర్షానికే కారిపోతుందని తెలిపారు. చదరపు అంగుళానికి రూ.13వేలు పెట్టి కట్టారని.. వాటి దుస్థితి చూడాలని పవన్‌కు సూచించారు. ఏ రోజైనా పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ అమరావతి సచివాలయానికి వెళ్లారా అని ప్రశ్నించారు.

# సివిల్ సర్జిన్ స్పెషలిస్టులకు ప్రమోషన్ ఇస్తూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు



**అమరావతి, ఆగస్టు 30 :** 2024 - 25 ప్యానల్ ఇయర్‌కు సంబంధించి సివిల్ సర్జిన్ స్పెషలిస్టులకు ప్రమోషన్ ఇస్తూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో.. ప్రస్తుతం నెల్లూరు జిల్లా రాపూర్ సీహెచ్ సీ లో పనిచేస్తున్న డాక్టర్ వి సరస్వతిని నరసాపురం పశ్చిమ గోదావరి జిల్లా ఏహెచ్ కు బదిలీ చేశారు.డాక్టర్ ఎం ఉషాబాలను ఎంసిహెచ్ ఒంగోలు నుంచి, ఏహెచ్ కావలి నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు.డాక్టర్ ఎన్ శైలజను ఏహెచ్ ధర్మవరం అనంతపురం నుంచి, ఏహెచ్ ఎమ్మిగనూరు కర్నూలు జిల్లాకు బదిలీ చేశారు.డాక్టర్ ఎన్ వనజ కుమారిని సిహెచ్‌సి ఏళేశ్వరం ఈస్ట్ గోదావరి నుంచి, ఏహెచ్ రంపచోడవరంకు బదిలీ చేశారు.ఆర్డర్ అందుకున్న పదిహేను రోజుల్లోగా ఆయా స్థానాల్లో జాయిన్ కావాలని ఆదేశిస్తు ఉత్తర్వులు జారీ చేశారు వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంపి కృష్ణబాబు.అటు, ఢిల్లీలో ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్న లవ్ అగర్వాల్‌ను మినిస్టరీ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీగా నియమించడంతో ఆయన్ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.సివిల్‌సప్లైస్ కమిషనర్ సౌరభ్ గౌర్‌కు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ మేరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు హ్యాపీగా ఉంది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

**విశాఖపట్నం:** తనకు 21 ఏండ్లు ఉన్నప్పుడే రాజకీయ ఆలోచనలు మొదలు పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు. అప్పుడే కమ్యూనిజం చదివానని పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సేనతో సేనాని కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలతో శనివారం నాడు పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికలో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీలయ్యానని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని ముందే తెలుసని పవన్ కల్యాణ్ తెలిపారు. కష్టాలు ఎలా ఉంటాయో భగవంతుడు తనకు చూపించాడని అన్నారు. ఓడిపోయిన తర్వాత మిగతావారిని ట్రాక్‌లో పెట్టేందుకు చాలా కష్టపడ్డానని చెప్పారు. అవమానాలు పడేవాడు, ఆశలు గుండెనిండా నింపుకున్న వాడు ముందుకు వెళ్లలేడని.. ఆశయాలు ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని ముందే గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారని అన్నారు. గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. తాను మాటలు



పోగేసుకుంటున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. చూడ్డానికి నేను మీకు దూరంగా ఉన్నా.. కష్టాలు ఎలా ఉంటాయో భగవంతుడు తనకు చూపించాడని అన్నారు. ఓడిపోయిన తర్వాత మిగతావారిని ట్రాక్‌లో పెట్టేందుకు చాలా కష్టపడ్డానని చెప్పారు. జనసేన పార్టీలో భావజాలం మన అందర్నీ దగ్గర చేసిందని జనసైనికులు, వీరమహిళలతో పవన్ కల్యాణ్ అన్నారు.పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నాజనం కోసం జనసేన నిరంతరం నిలబడుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. వచ్చే ఆవిర్భావ సభ నాటికి సంస్థాగత సైన్యం సిద్ధమవుతుందని పేర్కొన్నారు. పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నానని వెల్లడించారు. సినిమాల వల్లే తాను ఇంతమందికి చేరువయ్యాయని చెప్పారు. అక్టోబర్ నుంచి పార్టీ కేడర్‌తో సమావేశమవుతానని తెలిపారు. తనకు కులం, మతంతో సంబంధం లేదని వ్యాఖ్యానించారు.

## తిరుమలలో త్వరలో మరో భవనం అందుబాటులోకి 2500 మంది భక్తులకు ఈజీగా వసతి



**తిరుమల, ఆగస్టు 30:** తిరుమలలో నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శనివారం పరిశీలించారు. భవనంలోని హాళ్లు, కళ్యాణ కట్ట, మరుగుదొడ్లు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ అధికారులు అద్భుతంగా ఈ సముదాయాన్ని నిర్మించారని అభినందించారు. 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బోర్డు ఆమోదం తెలిపిన ఈ ప్రాజెక్టు ద్వారా తిరుమలలో యాత్రికుల వసతి సమస్యకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో 45 వేలమందికి మాత్రమే వసతి సౌకర్యాలు ఉన్నాయని, కొత్తగా నిర్మించిన పీఏసీ%-%5లో 2,500 మంది యాత్రికులు సులభంగా వసతి పొందగలరని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పీఏసీ భవనంలో అనేక ఆధునిక మార్పులు చేశామని పేర్కొన్నారు. 2,500 మందికి వసతి సౌకర్యం కల్పించినప్పటికీ, అవసరమైతే మరో 1,000 మంది యాత్రికులను కూడా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా మిల్క్ ఫీడింగ్ గది ఏర్పాటు చేశామని చెప్పారు. ఒకేసారి 1,400 మంది అన్నప్రసాదాలు స్వీకరించే విధంగా విస్తృతమైన అన్నప్రసాదాల హాలును ఏర్పాటు చేశారు. ప్రథమ చికిత్స కేంద్రం, కళ్యాణకట్ట, అన్న ప్రసాద వితరణ కేంద్రం, తదితర అన్ని అవసరమైన సదుపాయాలను ఈ భవనంలో కల్పించామని తెలియజేశారు.

# పరిటాల రవికి మరణం లేదు

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రామగిరి(అనంతపురం):** మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు మరణం లేదని, ఆయన ఆశయాలను పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ ముందుకు తీసుకువెళుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పరిటాల రవీంద్ర అందరి గుండెల్లో బతికే ఉన్నారని అన్నారు. రామగిరిలోని టీడీపీ కార్యాలయ ఆవరణలో పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను శుక్రవారం ఆమె ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి వేలాది మంది అభిమానులు తరలివచ్చారు. ముందుగా మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిటాల రవి ఆశయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో మంది అన్నదాతలకు అండగా నిలిచారని, పేదింటి ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేశారని, రక్తదానం చేయించారని అన్నారు. ఆయన గురించి కొందరు విమర్శలు చేయడం వారి కుసంస్కారానికి నిదర్శనమని అన్నారు.కట్టె కాలేవరకూ ఇక్కడే.పరిటాల రవికి దేవుడిచ్చిన



తండ్రి ఎన్టీఆర్ అని పరిటాలశ్రీరామ్ అన్నారు. పరిటాల రవీంద్రను కొండపల్లి సీతారామయ్య, ఎన్టీఆర్ ముందుండి నడిపించారని అన్నారు. ఆయన కుమారుడిగా పుట్టడం గర్వంగా ఉందని అన్నారు. తమ కట్టె కాలేవరకు టీడీపీలోనే పనిచేస్తామని, సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌ల కోసం నిలబడతామని అన్నారు. తండ్రి ప్రేమ తనకు చిన్నతనంలోనే దూరమైందని, కానీ వేలాది మంది అభిమానులను తమ కుటుంబానికి ఆయన అందించారని అన్నారు. తమను ముందుండి నడిపిస్తున్న అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. పరిటాల రవి పిలుపు ఇచ్చిన రక్తదానం నేటికి నిర్విరామంగా కొనసాగు తోందని అన్నారు. రక్తదాన శిబిరంపరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్టు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రుల సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వెయ్యి మందికి పైగా అభిమానులు రక్తదానం చేశారు. రక్త దాతలను పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ, జ్ఞాన, తేజస్విని పలకరించి, జ్ఞాపికలను అందజేశారు. బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహి ంచారు. 980 మందికి వివిధ రకాల పరీక్షలు , మందులు, కంటి అద్దాలను ఉచితంగా పంపిణీచేశారు.

# ఇకపై దర్జాగా ఇంట్లో కూర్చుని ఆన్‌లైన్‌లోనే చాలా సింపుల్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలకు సూపర్ న్యూస్ చెప్పింది. వారి కోసం ప్రభుత్వం కొత్తగా 'జీవనోపాధుల ప్రోత్సాహక విధానం' తీసుకొచ్చింది. డ్వాక్రా మహిళలు బ్యాంకు రుణం సులువుగా వస్తుంది.. అలాగే స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకోవడానికి కావలసిన అనుమతులు కూడా సులభం అవుతాయి. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తే చాలు. కార్యాలయాల చుట్టూ తిరగకుండానే రుణం పొందవచ్చు. రాష్ట్రంలో 2.74 లక్షల స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. వారిలో చాలా మంది ఇప్పటికే రుణాలు తీసుకొని ఉపాధి యూనిట్లు మొదలుపెట్టారు. మిగిలిన సభ్యులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఉపాధి పొందేలా ఈ కొత్త విధానం సహాయపడుతుంది.డ్వాక్రా మహిళలు మెప్మా పోర్టల్ ద్వారా 50 రకాల స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. మెప్మా పోర్టల్‌లో 'ఎల్‌హెచ్‌పీ సెల్'పై క్లిక్ చేసి బ్యాంకు రుణం కోసం పోర్టల్‌లోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.. వివరాలు అప్‌లోడ్ చేయాలి. అప్పుడు రుణం కోసం ప్రాసెస్ మొదలవుతుంది. స్థానికంగా మున్సిపాలిటి, నగరపాలక సంస్థ (కార్పొరేషన్)లోని మెప్మా అధికారులు సహాయం చేస్తారు. యూనిట్ ఏర్పాటుకు కావలసిన పెట్టుబడి, నెలవారీ ఆదాయం, అర్హతలు పోర్టల్‌లో ఉంటాయి. బ్యాంకు రుణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మెప్మా రిసోర్స్ పర్సన్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు దరఖాస్తుల పరిశీలించి అర్హతలు చూస్తారు. యూనిట్ ద్వారా ఆశించిన ఆదాయం వస్తుందో లేదో చూస్తారు. ఇలా ప్రతి మెప్మా పోర్టల్‌లో 'ఎల్‌హెచ్‌పీ సెల్'పై క్లిక్ చేసి బ్యాంకు రుణం కోసం పోర్టల్‌లోనే ఆన్‌లైన్‌లో యూనిట్ ఏర్పాటుకు ఎంత పెట్టుబడి కావాలో తెలుసుకోవచ్చు. నెలకి ఎంత ఆదాయం వస్తుందో కూడా తెలుసుకోవచ్చు. ఆ యూనిట్ పెట్టడానికి ఏ అర్హతలు కావాలో కూడా తెలుసుకోవచ్చు. మెప్మా ద్వారా డ్వాక్రా మహిళలు బ్యాంకు రుణాలు పొందడం సులభం. మెప్మా పోర్టల్‌లో 'ఎల్‌హెచ్‌పీ సెల్'పై క్లిక్ చేసి బ్యాంకు రుణం కోసం పోర్టల్‌లోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తుదారులు అర్హులని తేలిన తర్వాత వారి వివరాలను అప్‌లోడ్ చేస్తారు. మెప్మా లోన్ ఛార్జ్, ప్రమోషన్ మాడ్యూల్ ద్వారా ఆన్‌లైన్‌లో బ్యాంకులకు పంపిస్తారు. బ్యాంకులు పరిశీలించి రూ.50 వేల నుండి రూ.2 లక్షల వరకు రుణం ఇస్తాయి. ఒక యూనిట్‌ను ఏడాది పాటు అధికారులు పర్యవేక్షిస్తారు. యూనిట్ సరిగ్గా నడుస్తుందా, లోన్ డబ్బులు సక్రమంగా కడుతున్నారా వంటి విషయాలను గమనిస్తారు. వ్యాపారం బాగా చేయడానికి సలహాలు ఇస్తారు.

# ఎన్ని వీడియోలైనా పెట్టుకోండి భయం మా రక్తంలోనే లేదు: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు:** మీడియా, సోషల్ మీడియాల్లో తన హత్య కుట్రకు సంబంధించిన ఓ వీడియో సెన్సేషన్ కావడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. శుక్రవారం సాయంత్రం ఓ ఛానల్లో ప్రసారమైన వీడియో చూసి మొదట షాక్ కి గురయ్యానని అన్నారు. ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో కొందరు రౌడీషీటర్లు ఈ ఏడాది జులై 1న ఈ సంభాషణ జరిపినట్లు తెలిసిందని.. ఒకరేమో రూరల్ ఎమ్మెల్యేని లేపేస్తే డబ్బే డబ్బని, మరొకరేమో చంపేద్దామని, ఇంకొకరేమో రేపు మాట్లాడుకుందామని డిస్కషన్లు చేయడంపై విస్మయం వ్యక్తం చేశారు. మూడు రోజుల ముందే తన దృష్టిలోకి వచ్చిందని జిల్లా ఎస్పీ చెప్పారని.. కానీ, కనీస జాగ్రత్త చర్యలు తీసుకోమని సూచించలేదని తెలిపారు.ఎవరికీ భయపడం.ఒక పక్క ఈ వీడియో అన్ని న్యూస్ ఛానల్స్‌లో వస్తుంటే.. మరోపక్క గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టుగా.. వైసీపీ మీడియా, రోత పత్రిక దుర్మార్గంగా అబద్దాలు సృష్టించారని కోటంరెడ్డి అన్నారు. రాజకీయాల కోసం సొంత కుటుంబ సభ్యులని చంపిన చరిత్ర మాది కాదుని.. ఆస్తి కోసం కుటుంబ సభ్యులనే ద్వేషించే సంస్కృతి మాకు లేదని స్పష్టం చేశారు. విద్యార్థి నాయకుడిగా రౌడీమూకలని తరిమి తరిమి కొట్టానని.. నన్ను దిక్కరిస్తే



అణిచివేస్తానని హూంకరించినా, ఘీంకరించినా బెదిరే ప్రసక్తే లేదన్నారు.16 నెలల ముందే జగన్‌ని ధిక్కరించానని.. నన్ను, నా కుటుంబ సభ్యులని బెదిరించినప్పుడే భయపడలేదని గుర్తుచేశారు. ఎవ్వరికీ భయపడం.. నాకోసం నడిచే వారి కోసం కొండలనైనా, బండలనైనా ఎదుర్కొని తీరతానని వెల్లడించారు.వైసీపీ మీడియా గత కొంత కాలంగా నాపై విషం చిమ్ముతుంది. దానిని బట్టి కుట్ర వెనుక ఎవరున్నారో అర్థం చేసుకోవచ్చు. పదమూడు నెలల కిందట మూడవసారి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఎవరినైనా ఇబ్బంది పెట్టానా? నన్ను ఎందుకు కెలుకుతున్నారు? భయం... నా రక్తంలోనే లేదు. ఇలాంటి రౌడీలు, గూండాలని, బెదిరింపులు చాలా చూశా. భయపెడితే భయపడే వ్యక్తిని కాదు. ఎవరైనా భయపెట్టాలని చూస్తే, ఆ ప్రయత్నం పూర్తికాక ముందే భయమేమిటో చూపి స్తారు. ఇక పోలీసులూ ఎక్కడా వైఫల్యం చెందలేదు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు. పోలీసులు కచ్చితంగా పనిచేస్తున్నారు కాబట్టే వీడియో బయట కొచ్చింది. ఒకరు ఇప్పటికే ఓ కేసులో అరెస్ట్ అయ్యారు.

# తొందరలోనే తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అనంతపురం జిల్లా:** తాడిపత్రికి వెళ్లేందుకు వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి సుప్రీంకోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్న నేపథ్యంలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రపతి అనుమతి ఇచ్చినా సరే టీడీపీ నాయకుడు పొట్టి రవిని తాడిపత్రిలోకి రానివ్వలేదని ఆయన గుర్తుచేశారు. అయినా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రాకుండా అడ్డుకుంటున్నది తాను కాదని.. ఆయన వల్ల నష్టపోయిన బాధితులే అని వ్యాఖ్యానించారు.అధికారం అడ్డంపెట్టుకుని కేతిరెడ్డి పెద్దారెడ్డి చాలా అక్రమాలు, దౌర్జన్యాలు చేశారని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మహిళలు అని కూడా చూడకుండా టీడీపీ మహిళా కౌన్సిలర్లను పరిగెత్తించిన కొట్టిన ఘనత పెద్దారెడ్డిది అని విమర్శించారు. వైసీపీ హయాంలో పోలీసుల అండతో చాలామంది టీడీపీ కార్యకర్తలపై పీడీ యాక్ట్ కింద



కేసులు నమోదు చేసి, జిల్లా బహిష్కరణ చేశారని మండిపడ్డారు. తాడిపత్రిలో రాజకీయాలు చేయడానికి పెద్దారెడ్డి కుటుంబానికి అర్హత లేదని అన్నారు.త్వరలోనే తాడిపత్రికి వెళ్తా తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు నిన్న అనుమతినిచ్చింది. ఆయన తాడిపత్రికి వెళ్లకుండా ఎవరూ ఆపలేరని స్పష్టం చేసిన ధర్మాసనం.. అవసరమైతే ప్రైవేటు సెక్యూరిటీ పెట్టుకోవాలని సూచించింది. కేతిరెడ్డికి అవసరమైన సెక్యూరిటీ ఇవ్వాలని పోలీసులకు ఆదేశించింది. ఈ క్రమంలో కేతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తొందరలోనే తాడిపత్రికి వెళ్తానని తెలిపారు. సుప్రీంకోర్టు కాపీలను ఎస్పీకి అందజేస్తానని చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు పోలీసులకు సహకరిస్తానని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌లో 50 ఆయుధాలు కూడా వాడలేదు



**పహల్గాం :** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మే 7వ తేదీన విరుచుకుపడింది. ఈ ఆపరేషన్‌లో దాయాదికి భారీ నష్టం వాటిల్లింది. భారత్ చేపట్టిన దాడులకు పాక్ కాళ్లబేరానికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆ ఆపరేషన్‌కు సంబంధించిన కీలక విషయాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ తాజాగా పంచుకున్నారు. ఈ ఆపరేషన్‌లో 50 కంటే తక్కువ ఆయుధాలనే వినియోగించినట్లు చెప్పారు.ఓ జాతీయ మీడియా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 'పాక్‌తో ఘర్షణలు ఆపేందుకు ఐఏఎఫ్ చాలా తక్కువ ఆయుధాలనే వినియోగించింది. ఈ ఆపరేషన్‌లో 50 కంటే తక్కువ ఆయుధాలతోనే పాక్‌తో ఘర్షణలను ఆపగలిగాం. మన బలగాలు నియంత్రణ రేఖ వెంట అత్యంత కచ్చితత్వంతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని లక్ష్యాలను ఛేదించాయి. ఈ దాడులకు తట్టుకోలేక పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. మే 10న పాకిస్థాన్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చింది. యుద్ధాన్ని ప్రారంభించడం చాలా సులభం. కానీ దాన్ని ముగించడం అంత సులువైన పని కాదు. అందుకే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా మన బలగాలను సంసిద్ధంగా ఉంచాం' అని ఆయన చెప్పుకొచ్చారు.

# లాల్‌బాగ్చా రాజాను దర్శించుకున్న అమిత్ షా



**ముంబై :** దేశ వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబై లో ఈ వేడుకలు ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. తాజాగా ముంబై నగరంలోని ఫేమస్ లాల్ బాగ్చా రాజా ను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దర్శించుకున్నారు. లాల్ బాగ్చా మార్కెట్‌లో కొలువుదీరిన ఈ భారీ గణనాథుడిని షా తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముంబైలో గణేశ్ చతుర్థి అంటే ముందుగా గుర్తొచ్చేది 'లాల్‌బాగ్చా రాజా' గణనాథుడు. హైదరాబాద్‌లో ఖైరతాబాద్ మహా గణపతి ఎంత ఫేమస్సో ముంబై వాసులకు ఈ గణనాథుడు అంత ఫేమస్. 1934 నుంచి లాల్‌బాగ్చా మార్కెట్‌లో కొలువుదీరే ఈ గణనాథుడి వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. సినీ సెలబ్రిటీల నుంచి నాయకుల వరకూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ గణనాథుడిని దర్శించుకుంటుంటారు.

# మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ:** మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తాజాగా మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కోసం రాజస్థాన్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి దరఖాస్తు చేసుకున్నారు. ధన్‌ఖడ్ 1993 నుంచి 1998 వరకూ కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు.పదవీ కాలం కంటే ముందుగానే ఆరోగ్య కారణాల రీత్యా ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్నట్టు రాజస్థాన్ అసెంబ్లీ సెక్రటేరియట్ ధ్రువీకరించింది. ఈ దరఖాస్తును ఆమోదించే ప్రక్రియ మొదలైనట్టు తెలుస్తోంది.సుదీర్ఘ రాజకీయ ప్రయాణంజగదీప్ ధన్‌ఖడ్ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం సాగించారు. జనతాదళ్ టిక్కెట్టుపై 1989లో ఝుంఝును లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు. అప్పటి ప్రధానమంత్రి చంద్రశేఖర్ ప్రభుత్వంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 1993లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కిషన్‌గఢ్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 నుంచి 2019 వరకూ పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా పనిచేశారు. 2022 నుంచి 2025 వరకూ ఉపరాష్ట్రపతి బాధ్యతలు నిర్వహించారు.పెన్షన్ స్కీమ్రాజస్థాన్ ప్రభుత్వ పెన్షన్ స్కీమ్ ప్రకారం, మాజీ ఎమ్మెల్యేలకు వారి పదవీకాలం ఆధారంగా పెన్షన్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. ధన్‌ఖడ్‌కు రూ.42,000 వరకూ నెలవారీ పెన్షన్ రావచ్చని తెలుస్తోంది. అదనంగా ఉచిత వైద్య సౌకర్యం, ప్రయాణ అలవెన్సులు, అసెంబ్లీ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తారు. ఇతర అడ్మినిస్ట్రేటివ్ సౌకర్యాలు కూడా ఉంటాయి.

# ఎన్నికల్లో గెలవలేం- ప్రజల హృదయాలను గెలుచుకుంటేనే ఏదైనా: మాజీ కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ:** బీజేపీ, ఎన్నికల కమిషన్?పై కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై మాజీ కేంద్ర మంత్రి ఉమాభారతి స్పందించారు. 'కేవలం ఎన్నికల కమిషన్‌తో ఎలక్షన్లలో గెలవలేం. ప్రజల హృదయాలను గెలుచుకోవడం ద్వారానే గెలవగలం' అని ఆమె అన్నారు. కాంగ్రెస్ నాయకుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడే ముందు ఆలోచించాలని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవడానికి హెూమియోపతి మం దులు వాడాలని ఆయనపై విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఏఎన్?ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయ కురాలు ఉమాభారతి కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్? ఎన్నికల్లో గెలవలేక పోయిందని, అది తుడిచిపెట్టుకుపోతోందని విమర్శించారు. ఎన్నికల కమిషన్?తో ఎన్నికల్లో గెలవలేం. ప్రజల హృదయాలను గెలుచుకోవడం ద్వారానే గెలవగలుగుతాం అనేది రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలన్నారు. ముందుగా ప్రజల హృదయాలను గెలుచుకోవడం నేర్చుకోమని రాహుల్‌కు సూచించారు."మీరు సాయుధ దళాలను అగౌరపరుస్తున్నారు. ఆర్టికల్ 370 పునరు ద్ధరణ గురించి మాట్లాడుతున్నారు. ఆయోధ్యలో నిర్మించిన రామాలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానం ఉన్నప్పటికీ మీరు? హాజరు కాలేదు. జాతీయ గర్వానికి సంబం ధించిన అన్ని విషయా లను మీరు విస్మరిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ సలహా దారులు తాము ఎన్నికల్లో గెలుస్తామని, ప్రజలు వారి నియంత్రణలో ఉన్నాం'ని అనుకు న్నారు. కానీ ఆమె ఓడిపోయారు. ఓటర్లు ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయం వారి చేతిల్లోనే ఉంటుంది"

# అన్ని రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖ



**చెన్నై:** కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. నిజమైన సమా ఖ్య విధానాన్ని బలోపేతం చేయాలని అందులో కోరారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాన్ని అధ్యయనం చేయడానికి తమిళ నాడు సర్కార్ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ వెబ్‌సైట్‌లో తమ అభిప్రాయాలను పంచుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రాధా న్యాలను ప్రభావితం చేస్తాయి "కేంద్ర స్థాయిలో పెద్ద మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. అవి రాష్ట్ర విధులను ఖూనీ చేస్తాయి. ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లకు సంబంధించిన షరతులను, కేంద్ర పథకాల మార్గదర్శకాలను, కొన్ని ఆమోదాలను, రాష్ట్ర ప్రాధాన్యాలను అవి ప్రభావితం చేస్తాయి" అని స్టాలిన్ తన లేఖ? లేఖలో ఆరోపించారు. "ఇప్పుడు మనం నిర్ణయాత్మక సమయంలో ఉన్నాం. ఈ పరిణామాలను తిరిగి అంచనా వేయడం, నిజమైన సమాఖ్యవాదాన్ని బలోపేతం చేసే భవిష్యత్తు ప్రణాళికను సృష్టించడం అవసరం" అని స్టాలిన్ అన్నారు.ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు కేంద్రం, రాష్ట్రాల సంబంధాలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ గురించి ప్రస్తావించారు స్టాలిన్. ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ మాజీ వైస్- ఛాన్సలర్ కె. అశోక్ వర్ధన్ శెట్టి, తమిళనాడు ప్లానింగ్ కమిషన్ మాజీ వైస్- ఛాన్స?లర్ ఎం. నాగనాథన్ ఆ కమిటీలో ప్యానెల్ సభ్యులుగా ఉన్నారని స్టాలిన్ తెలిపారు.వివరణాత్మక ప్రతిస్పందనలను ఇవ్వండిఆ కమిటీ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అభిప్రాయాలను సేకరించ డానికి ఒక ఆన్‌లైన్ ప్రశ్నాపత్రాన్ని సిద్ధం చేసిందని స్టాలిన్ వెల్లడించారు. ఆగస్టు 23వ తేదీన కేంద్రం- రాష్ట్ర సంబంధాలపై జరిగిన సెమినార్‌లో ఆయన దీనిని ప్రారంభించారు. ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, సంబంధిత విభాగాలు ప్రశ్నాపత్రాన్ని పరిశీలించి వివరణాత్మక ప్రతిస్పందనలను అందించాలని ఆయన కోరారు.క్రియాశీల భాగస్వామ్యం అమూల్యమైనది!

అన్ని రాష్ట్రాల సమష్టి సంకల్పాన్ని ప్రతిబింబించే పత్రాన్ని రూపొందించడంలో, దేశ సమాఖ్య పునాదులను బలోపేతం చేయడంలో క్రియాశీల భాగస్వామ్యం అమూల్యమైనదని స్టాలిన్ అన్నారు. అటువంటి ప్రయత్నం రాజకీయాలు, పక్షపాతానికి అతీతంగా ఉంటుందని తమిళనాడు ముఖ్యమంత్రి తెలిపారు. అంతా కలిసి, మన రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తిని పునరుద్ధరించుకుందామని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు బలమైన, న్యాయమైన, సమాఖ్యమైన ఐక్యతను అందిద్దామని చెప్పారు.ముందు సమావేశం- ఆ తర్వాత లేఖఅయితే దేశంలోని సంకీర్ణ పార్టీలు పాలించే రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు, కేరళ ఆర్థిక మంత్రి కేఎన్ బాల గోపాల్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కర్ణాటక రెవెన్యూ మంత్రి కృష్ణ బైరే గౌడ ఆ సమావేశంలో పాల్గొన్నారు.

# జమ్ముకశ్మీర్ లో ఎన్‌కౌంటర్ 'హ్యూమన్ జీపీఎస్'గా పేరొందిన ఉగ్రవాది బగు ఖాన్ హతం




**జమ్ముకశ్మీర్ :** ఆపరేషన్ సిందూర్'తో మొదలైన ఉగ్రవాదుల ఏరివేత ఇప్పటికీ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో 'హ్యూమన్ జీపీఎస్'గా పేరొందిన ఉగ్రవాది హతమయ్యాడు. ఉగ్రకుట్రలు పన్నడం, సరిహద్దు వెంబడి చొరబాట్లకు మూలమైన బగు ఖాన్ అలియాస్ సమందర్ చాచాను శనివారం భారత భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. కరుడుగట్టిన ఉగ్రవాది అయిన బగుఖాన్ 1995 నుంచి పాక్ అక్రమిత కశ్మీర్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాడు. భారత్‌లో విధ్వంస కాండకు వ్యూహ రచన చేయడంతో పాటు ఉగ్రమూకల్ని సరిహద్దు దాటించడంలో కీలకమైన పాత్ర పోషించిన బగు ఈసారి తప్పించుకోలేకపో యాడు.శనివారం మరొక టెర్రరిస్ట్‌తో కలిసి నౌషెరా నార్ ప్రాంతంలో బార్డర్ దాటబోయాడు బగు. వాళ్లను అడ్డుకునేందుకు భారత సైన్యం కాల్పులు జరిపింది. ఇరువర్గాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లో బగు సహా అతడితో వచ్చిన మరో ఉగ్రవాదిని సైన్యం హతమార్చింది. గురెజ్ సెక్టార్ నుంచి వందకు పైగా జరిగిన చొరబాటు ప్రయత్నాల్లో బగు ఖాన్ హస్తం ఉందని.. వీటిలో చాలావరకూ విజయవంతం అయ్యాయని భారత సరిహద్దు దళాలు పేర్కొన్నాయి.బగా ఖాన్ తొలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. అతడు హిజ్‌బుల్ కమాండర్‌గా ఉన్నప్పుడు ప్రతి ఉగ్రదాడి ప్రణాళికలో పాల్గొన్నాడు. సరహద్దు ప్రాంతాలపై పూర్తి అవగాహన కలిగిన బగా గురెజ్, సమీప ప్రాంతాల నుంచి పలువురిని లైన్ ఆఫ్ కంట్రోల్ దాటించడంలో కీలకంగా వ్యవహరించాడు. కొన్నేళ్లుగా భారత సైన్యం నుంచి తప్పించుకు తిరుగుతున్న అతడు హతమయ్యాడు. అతడి చావుతో పీఓకేలోని ఉగ్రమూకలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే.

# జమ్మూకశ్మీర్‌లో కొండచరియలు విరిగిపడి 10మంది మృతి




**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు ముంచెత్తున్నాయి. రియాసి జిల్లా, మహోర్‌లోని మారుమూల గ్రామమైన బద్దర్‌లో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీనితో ఒకే కుటుంబంలోని ఏడుగురు మరణించారు. అందులో తల్లిదండ్రులు సహా ఐదుగురు చిన్న పిల్లలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాంబాన్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, నలుగురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు.కొట్టుకుపోయిన ఇళ్లు'రియాసి జిల్లాలోని బద్దర్ గ్రామంలో కొండ చరియలు విరిగిపడి నివాస భవనంపై పడ్డాయి. దీనితో ఆ భవనం నేలమట్టం అయ్యింది. అందులో చిక్కుకున్న ఏడుగురు మరణించారు. మృతదేహాలను వెలికి తీసేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. భారీ వరదల వల్ల ఈ ప్రాంతంలోని పలు ఇళ్లు కూడా కొట్టుకుపోయాయి, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. వరదల ధాటికి పలువురు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కనుగొనేందుకు స్థానిక అధికారులను బృందాలుగా పంపుతున్నాం' అని అధికారులు తెలిపారు.భారీ వర్షాలు కురిసే అవకాశంమరోవైపు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. శని, ఆదివారాల్లో పూంఛ్, కిశ్త్‌వాడ్, జమ్మూ, రాంబన్, ఉధంపుర్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దీనితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లాలని అధికారులు కోరారు.జమ్మూకశ్మీర్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడి శ్రీనగర్ జాతీయరహదారితో సహా పలు ప్రాంతాల్లోని ప్రధాన మార్గాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా ఉధంపుర్ జిల్లాలోని జఖేనీ, చెనాని మధ్య కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇక్కడ రెండు వేలకుపైగా వాహనాలు నిలిచిపోయాయి.క్లౌడ్ బరస్ట్ అంటే ఏమిటిసాధారణంగా ఒక నిర్దిష్ట ప్రాంతంలో తక్కువ వ్యవధిలో భారీగా వర్షం పడడాన్ని క్లౌడ్ బరస్ట్ అని అంటారు. టెక్నికల్?గా చెప్పాలంటే, ఒక ప్రాంతంలో గంటలోపు 100 మి.మీ వర్షపాతం పడితే దానిని క్లౌడ్ బరెస్ట్ అని అంటారు. దీని వల్ల కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉంటుంది. దీని వల్ల కొండపై నుంచి భారీ రాళ్లు, చెట్లు కింద జారిపడి, వాటి మార్గంలో ఉన్నవన్నీ నాశనం అవుతాయి.భారీగా ప్రాణ, ఆస్తి నష్టం ఆగస్టు 26న రియాసిలోని కాట్రా ప్రాంతంలో వైష్ణోదేవి మందిరం సమీపంలో కొండచరియలు విరిగిపడి దాదాపు 35 మంది చనిపోగా, డజన్ల మంది తీవ్రంగా గాయపడ్డారు. దొడా జిల్లాలో వచ్చిన ఆకస్మిక వరదల్లో చిక్కుకుని నలుగురు మృతి చెందారు. అంతకు ముందు ఆగస్టు 14న మచైల్ మాతా ఆలయానికి వెళ్లే మార్గంలోని చిసోటి గ్రామం వద్ద క్లౌడ్ బరస్ట్? జరిగి 60 మందికి పైగా మరణించగా, వందల మంది గాయపడ్డారు. అనేక మంది గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు. జమ్మూకశ్మీర్? సహా, అనేక ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండ చరియలు విరిగిపడడం లాంటి ప్రకృతి విపత్తుల వల్ల చాలా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన విషయం తెలిసిందే.

# టీటీఈ దగ్గరే ఇకపై టికెట్ కొనుక్కోవచ్చు




**ఢిల్లీ:** రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. టికెట్ల కోసం ఇకపై రైల్వే స్టేషన్లలో క్యూలైన్లలో నిల్చోవాల్సిన అవసరం లేదు. బస్సులో మాదిరిగానే రైలులోనే ఇకపై టికెట్లను తీసుకోవచ్చు. టీటీఈలు, టికెట్ తనిఖీ బృందాలు ఈ టికెట్లను జారీ చేయనున్నాయి.రైల్వే స్టేషన్లలోని టికెట్ కౌంటర్ల వద్ద రద్దీ నుంచి ఉపశమనం కలిగించేందుకు రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మొబైల్ టికెటింగ్‌ను రాయ్‌పూర్ రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. టీటీఈ, టికెట్ తనిఖీ బృందానికి అరచేతిలో ఇమిడి ఉండే పరికరాన్ని అందజేశారు. వాటి సాయంతో ప్రయాణికులు ఎంతమంది, ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్న వివరాలను నమోదు చేస్తున్నారు. అనంతరం వారికి అందజేసిన ప్రింటర్ల ద్వారా టికెట్లు జారీ చేస్తున్నారు. ఈ విధానాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా అన్ని మేజర్ స్టేషన్లలో ప్రవేశపెట్టేందుకు రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ట్రంప్ ఎక్కడ మిస్సింగ్'పై ఆందోళన



**అమెరికా:** అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవల్ ఆఫీస్ లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక అనారోగ్యం వార్తల వేళ ట్రంప్ 'అదృశ్యం' వార్తలు జోరుగా ప్రచారం జరుగుతున్నాయి. ఏది చెప్పాలన్నా నిమిషాల్లో మీడియా ముందు ప్రత్యక్షమయ్యే అధ్యక్షుడు.. రెండు రోజులుగా బాహ్యప్రపంచానికి కనిపించట్లేదు ఎలాంటి మీడియా సమావేశాలనూ నిర్వహించట్లేదు. వారాంతంలో కూడా పబ్లిక్ ఈవెంట్లు వైట్‌హౌస్ షెడ్యూల్‌లో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో 'అధ్యక్షుడు ట్రంప్‌కు ఏమైంది..? ఆయన ఎక్కడ ఉన్నారు..? అసలు ఏం జరుగుతోంది?' వంటి పోస్టులు నెట్టింట దర్శనమిస్తున్నాయి. కొందరు 'ట్రంప్ చనిపోతే' అంటూ పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం ఎక్స్‌లో అధ్యక్షుడి ఆరోగ్యంపై ఊహాగానాలు.అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్‌తో భేటీ సందర్భంగా ట్రంప్ చేతిపై కమిలిన గాయాలు కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఆయన ఎక్కడఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక భాగంలో ఇలాంటి గాయాలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తా.. జేడీ వాన్స్మరోవైపు ట్రంప్ అనారోగ్యం వార్తల వేళ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ సంచలన కామెంట్స్ చేశారు. యూఎస్ఏ టుడేతో మాట్లాడిన జేడీ వాన్స్.. ట్రంప్ ఆరోగ్యంపై మాట్లాడారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే వచ్చిన కథనాలు అమెరికా ప్రజల్లో ఆందోళన రేకెత్తించాయి. అందులో వాస్తవం లేదు. ట్రంప్ ప్రస్తుతం ఆరోగ్యంగా, చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు భయంకరమైన విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ, వాటన్నింటినీ దాటుకొని తన పదవీ కాలాన్ని ట్రంప్ పూర్తి చేస్తారని ఆశిస్తున్నా. అమెరికా ప్రజలకు ఇంకా గొప్ప పనులు చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. ఒకవేళ ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుదప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ట సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో




ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కోతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విద్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి.

# జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

**ఆయన గెలుపు అవసరముందని వెల్లడి**

**ఐదు వామపక్షాల విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్30:** ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్‌ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు- వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు- తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ-లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ధ గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు- వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# మాతరుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

**మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి**

**శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్30:** ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు-. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజన్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి.



# సురవరం సేవలు చిరస్మరణీయం



'భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దది. దేశానికి, దేశ ప్రజలకు అంబేద్కర్ ఇచ్చిన విలువైన బహుమతి ఇది. మతం, కులం, భాషలతో సంబంధం లేకుండా, ప్రజలందరికీ లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, సమానత్వాలను ప్రసాదించింది. ఒక సవరణ ద్వారా సోషలిజం అనే భావాన్ని చేర్చి రాజ్యాంగానికి పరిపూర్తిని అందించారు. మన రాజ్యాంగం భావస్వేచ్ఛ, జీవించే హక్కులతోపాటు అంటరానితనాన్ని రద్దు చేసింది. ఆ విధంగా మనిషికి ఒక సంపూర్ణ స్వేచ్ఛను రాజ్యాంగం అందించింది' అంటూ 2017, ఫిబ్రవరిలో భారత భారత కమ్యూనిస్టు పార్టీ ఒకనాటి సుప్రీం సురవరం సుధాకర్ రెడ్డి రాజ్యాంగం ఔన్నత్యాన్ని కొనియాడారు. అంటే దాదాపు 8 సంవత్సరాల క్రితమే ఆయన రాజ్యాంగం రక్షణ గురించిన అవసరాన్ని నొక్కి చెప్పారు.అదే వ్యాసాన్ని ముగిస్తూ 'సంఘ్ పరివార్ శక్తులు భారత రాజ్యాంగాన్ని లక్ష్యంగా చేసుకొని పని చేస్తున్నాయి. దాని స్థానంలో మనుధర్మాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నాయి. అయితే. భారత రాజ్యాంగాన్ని ప్రజలు సృష్టించుకున్నారు. ప్రజలే దానిని పరిరక్షించుకోవాలి. దానికి కమ్యూనిస్టులుగా మనం సర్వశక్తులు ఒడ్డి పోరాడాలి" అంటూ కర్తవ్య బోధ చేశారు. సురవరం సుధాకర్‌రెడ్డి 82 సంవత్సరాలు సంపూర్ణంగా జీవించి, గత వారం రోజుల క్రితం భౌతికంగా మన నుంచి దూరమయ్యారు. ఆయన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన సురవరం తన భౌతిక కాయాన్ని అగ్నికో, భూమికో వృథాగా అర్పించకుండా, పరిశోధనల నిమిత్తం వైద్యశాలకు అప్పగించి, అందులో కూడా ఒక ప్రయోజనాన్ని మనందరికీ చూపించారు.సురవరం సుధాకర్ రెడ్డి ఒక అరుదైన కమ్యూనిస్టు నేత. ఒక సాధారణ విద్యార్థి కార్యకర్తనుంచి పార్టీ అత్యున్నత పదవి ప్రధాన కార్యదర్శి దాకా అన్ని పదవులను సమర్థవంతంగా నిర్వహించిన ఘనత దక్కించుకున్నవారు. ఇది కొందరికి మాత్రమే సాధ్యం. అటువంటి ఒక అరుదైన వ్యక్తి సురవరం. విద్యార్థి, యువజన, రైతు, కార్మిక నాయకుడుగా, పౌరహక్కుల కార్యకర్తగా ఎన్నోబాధ్యతలను మోసినవాడు. అంచెలంచెలుగా ఒక మెట్టు పైనుంచి మరొక మెట్టుకు సమర్థవంతంగా పయనించినవాడు. లోక్‌సభకు 1998, 2004 సంవత్సరాల్లో రెండు సార్లు ఎన్నికై అక్కడ కూడా తన ముద్రను బలంగా వేసినవాడు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ ప్రాంతంలోని కొండ్రావుపల్లిలో 1942, మార్చి 25వ తేదీన జన్మించిన సురవరం బాల్యం నుంచే ఉద్యమ భావాలను అందిపుచ్చుకున్నారు.అతని తండ్రి వెంకట్రామిరెడ్డి నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు.ఆ వారసత్వాన్ని ఆయన తన నరనరాన జీర్ణించుకున్నారు. హైస్కూల్‌లో ఆయన ఆరంభించిన ఉద్యమ ప్రస్థానం చివరి శ్వాస వరకు కొనసాగింది. ఇది కూడా సురవరం ఉద్యమ జీవితానికి లభించిన అరుదైన గౌరవం. 1942లో జన్మించిన సురవరం తెలంగాణలోని అన్ని రకాల ప్రజాఉద్యమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వామి అయ్యారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో పసివాడుగా ఉన్నప్పటికీ ఆ ఛాయలు ఆయన మనసులో ముద్ర వేసుకున్నాయి. దానికి నాటి ఆయన చదువు. ఉస్మానియాలో న్యాయశాస్త్ర విద్యను చదవడం యాదృచ్ఛికం కాదు. రాజకీయ జీవితాన్ని తన ఆశయంగా ఎంచుకున్న వాళ్లందరూ న్యాయశాస్త్ర విద్యను ఎంచుకోవడం ఆనాడు ఒక అనుభవం.ఆ తర్వాత ఆయన తన భవిష్యత్ ప్రయాణాన్ని నిర్ణయించుకొని వెనుకడుగు వేయకుండా, పెడదారిలోకి వెళ్లకుండా ఒక ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా బతికారు. అదే సమయంలో ఆయన రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాల్లో ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను చాలా శక్తివంతంగా వెల్లడించారు. ముఖ్యంగా రాజకీయ పార్టీల స్వభావాన్ని నిర్మొహమాటంగా బయటపెట్టారు. ఒకవైపు భారతీయ జనతా పార్టీ సైద్ధాంతిక తిరోగమన విధానాలను ఎండగడుతూనే, రెండో వైపు కాంగ్రెస్ చేసిన, చేస్తున్న తప్పులను కూడా అదే స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ విధానాలు ఏ విధంగా భారతీయ జనతా పార్టీ బలం పెంచుకోవడానికి ఉపయోగపడుతాయని ముందు హెచ్చరించిన రాజనీతిజ్ఞుడు. 2013లో ఢిల్లీలో జరిగిన ఎన్నికల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పరిస్థితికి అద్దం పట్టాయి.'కాంగ్రెస్‌లో ఒక చిన్న గ్రూపు ప్రభుత్వ విధానాలను, కాంగ్రెస్ పార్టీని శాసిస్తున్నది. కాంగ్రెస్ నాయకత్వం ప్రజలనుండి దూరం కావడం జరిగింది. ఇలాంటి పెద్ద తప్పులను గుర్తించడంలో కాంగ్రెస్ అధినాయకత్వం విఫలమవుతున్నది. ఇది నరేంద్ర మోడీ బలపడడానికి ఉపయోగపడుతున్నది' అంటూ 2013 డిసెంబర్ 22వ తేదీన సురవరం చేసిన హెచ్చరిక. అంతేకాకుండా ఆయన రాజనీతికి కూడా నిదర్శనం. ఆయన లోక్‌సభ సభ్యుడిగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. సిపిఎం పార్టీ తెలంగాణ ఉద్యమానికి దూరంగా ఉంటున్న సమయంలో సిపిఐ పార్టీ తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలబెట్టడం మాత్రమే కాకుండా, ఒక ఉద్యమ నిర్మాణానికి తన నాయకత్వం అందించిన

## శ్రీ వివన్ క్రియేషన్స్ బ్యానర్ పై సీనియర్ జర్నలిస్టు అయిలు రమేష్ దర్శకత్వంలో ఆశిర్ చెల్క నిర్మించిన




"బేతాళుడు " జానపద లఘు చిత్ర పోస్టర్ ను శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ( సుడా ) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శనివారం నాడు రిలీజ్ చేశారు . ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ షార్ట్ ఫిలిమ్స్ నిర్మాణం లో తెలంగాణ లోనే కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు . షార్ట్ ఫిలిం కళాకారులకు తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు .ఈ సందర్భంగా చిత్ర దర్శకులు అయిలు రమేష్ మాట్లాడుతూ షార్ట్ ఫిలిం ఇండస్ట్రీలోనే మొట్టమొదటిసారిగా బేతాళుడు అనే జానపద చిత్రాన్ని రూపొందించమన్నారు. ఇందులో నటించిన కళాకారులందరూ అద్భుతంగా తమ ప్రతిభను చూపించారన్నారు . ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకులు అయిలు రమేష్ , సీనియర్ నటులు డాక్టర్ శివరాం , నటీమణులు కీర్తి , అంజలి , ఎడిటర్ ఆకేనా భాస్కర్ , మేకప్ ఆర్టిస్ట్ అశోక శ్రీ రామోజీ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రంలో డాక్టర్ శివరాం , వేముల అశోక్ , కిషోర్ దూలూరు , కీర్తి , నిఖిల్ చిట్ల , మనీషా , కనపర్తి శ్రీనివాస్ , రాణి , మర్రి రాజు , మాస్టర్ వివన్ , అంజలి , శర్వాణి తదితరులు నటించారు ఈ చిత్రానికి మేకప్ : అశోక్ చారి శ్రీరామోజు ,కాస్ట్యూమ్స్ : రాణి , ధర్మరాజు , ప్రొడక్షన్ సహకారం : భైరగొని భాస్కర్ ,అజయ్ ,రచన సహకారం : శివ తారక్ , ఎడిటింగ్ : ఆకేన భాస్కర్ కెమెరా : కిషన్ నునుగొండ , నిర్మాత : ఆశిర్ చెల్క ,కథ , మాటలు , పాటలు ,స్క్రీన్ ప్లే , దర్శకత్వం : అయిలు రమేష్ .

## ముడి చర్ల గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు







**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా....లింగపాలెం మండలం ముడిచెర్ల గ్రామంలో ఈరోజు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో చట్టాలపై ఉచిత అవగాహన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావి. రమాదేవి కొండయ్య.చింతలపూడి కోర్టు న్యాయమూర్తి సిహెచ్ మధుబాబు న్యాయవాదులు లింగపాలెం మండలం తాసిల్దార్, నజీముల్లాషా ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న బాబు, ఎండి అక్బర్ అలీ.గ్రామస్తులు పాల్గొన్నారు,

## చింతలపూడి ఆశ్రమం వీధిలో నిలబెట్టిన గణేష్ మహోత్సవ నవరాత్రుల భాగంగా కేతేపల్లి చందు దంపతులు పూజలు



**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం ఎస్ఎం పాషా రిపోర్టర్... .చింతలపూడి పట్టణంలోని ఆశ్రమం వీధి మరియు కొప్పుల వారి వీధిలో నిలబెట్టిన గణపతి నవరాత్రుల బాలగంగాశుక్రవారం సాయంత్రం కేతేపల్లి చందు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు భక్తులకు ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కేతేపల్లి చందు. లోపుడి సూర్యం. (లేటు) పొప్పాక నాగు. మిద్దె.విజేశ్వరరావు మరియు ఐకాన్ టీం గణేష్ ఉత్సవ కమిటీ వారు పాల్గొన్నారు.


## కోమలి గ్రామం లో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ ఐ ఇసి క్యాంపెయిన్ హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన సదస్సు





**తాడిపత్రి :**తాడిపత్రి మండలం లోని కోమలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అనంతపురము జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా మాస్ ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఇసి క్యాంపెయిన్ మరియు కరపత్రాలు కోమలి గ్రామంలో హెచ్.ఐ.వి.ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలని హెచ్.ఐ.వి. ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ ఏక్ట్ 2017ఏ ఆర్ టి మందులు, ఏపి ఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ప్రాజెక్టు మేనేజర్ జగన్నత రెడ్డి, విజయలక్ష్మి,ఓ ఆర్ డబ్ల్యూ హామీద, పీర్ ఎడ్యుకేటర్స్ సుమలత, రాఘవేణి, రిజ్వానా పాల్గొన్నారు.

## ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీలపై పోలీసుల దాడులు చెన్నంపల్లె గ్రామంలో పోలీసుల అరాచకం



**అనంతపురం :**ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి దూరి మహిళలను చితకబాదారు బుక్కరాయసముద్రం మగ పోలీసులు బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో దళితవాడ గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసులపై రంగులు పడ్డాయని దళితులపై పోలీసుల ఆగ్రహం వ్యక్తం చేస్తూ దళితుల ఇళ్ళలోకి దూరి మహిళలని చూడకుండా విచక్షణా రహితంగా చితకబాదారు పోలీసులు.వీడియో తీస్తుండగా ఫోన్ లాక్కుని రిపోర్టర్ ను కూడా చితకబాదారు బుక్కరాయ సముద్రం పోలీసులు. ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీలపై పోలీసుల దాడులుఎస్సీ కాలనీలో ఇళ్లలోకి దూరి మహిళలను చితకబాదిన మగ పోలీసులుబుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో ఉద్రిక్తతదళితవాడ గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసులపై రంగులు పడ్డాయని దళితులపై పోలీసుల ఆగ్రహందళితుల ఇళ్ళలోకి దూరి మహిళలని చూడకుండా విచక్షణా రహితంగా చితకబాదిన పోలీసులు.వీడియో తీస్తుండగా ఫోన్ లాక్కుని రిపోర్టర్ ను కూడా చితకబాదిన బుక్కరాయ సముద్రం పోలీసులు.

# దూర విద్యతో యువతకు దగ్గరవుతున్న విద్య అవకాశాలు

### (31 ఆగష్టు "ప్రపంచ దూరవిద్య దినోత్సవం" సందర్భంగా)

"దూర విద్య" లేదా "డిస్టెన్స్ లెర్నింగ్" విధానానికి 300 ఏండ్ల క్రితమే అడుగులు పడడం ప్రారంభమైంది. తొలి ఓపెన్ యూనివర్సిటీ ఇంగ్లాండులో ప్రారంభం చేశారు. తొలి ఆన్‌లైన్ కోర్సులను టొరెంటో యూనివర్సిటీ ప్రారంభించింది. భారత్‌లో తొలి ఓపెన్ యూనివర్సిటీ 1982లో హైదరాబాద్?లో "డా: బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ"గా ప్రారంభమైంది. "భారత దూర విద్య పితామహుడి"గా తెలంగాణ తెలుగు తేజం ఆచార్య జి. రాంరెడ్డిని పిలవడం గర్వకారణంగా ఉన్నది. దూర విద్య రెండు రకాలుగా పరిగణించబడుతుంది. వీటిలో "రిమోట్ లెర్నింగ్" లేదా "దూర విద్యా విధానం" మరియు "హైబ్రిడ్ విధానం" ఉన్నాయి. హైబ్రిడ్ విధానంలో ఆన్‌లైన్ బోధనతో పాటు కొంత మేరకు సాంప్రదాయ తరగతి గది బోధనలు కూడా ఉంటాయి. కోవిడ్ విపత్తు ప్రపంచాన్ని కమ్మిన వేళ ఇంట్లోంచి విద్యార్థులు ఆన్‌లైన్ బోధనా తరగతులు వింటూ తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించడం మనకు తెలుసు. తమ ఇండ్ల నుంచి లేదా పని ప్రదేశం నుంచే విద్యను కొనసాగించడం, సాంప్రదాయక తరగతి హాజరు నియమాలకు దూరంగా ఎక్కడి నుంచైనా చదువుకునే వెసులుబాటు కలిగి ఉండడాన్ని "దూర విద్య" లేదా "డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (లెర్నింగ్)" అని పిలుస్తున్నాం. దూర విద్యలో "కరెస్పాండెన్స్ కోర్సులు", "ఇంటర్నెట్ ఆధారిత ఆన్‌లైన్ కోర్సులు", "సార్వత్రిక (ఓపెన్) విశ్వవిద్యాలయ విద్య", "వీడియో కాన్ఫరెన్సింగ్ కోర్సులు" ఉన్నాయి.

**ప్రపంచ దూర విద్య దినోత్సవం:**

వివిధ కారణాలతో సాంప్రదాయ విద్యను కొనసాగించలేని ప్రజలకు దూర విద్య బోధనలు ఓ అపూర్వ వరంగా మారుతున్నాయి. మన ఇంటి నుంచి, ఉద్యోగ ఉపాధులు చేసుకుంటూ, మన తీరిక సమయాల్లో చదువుకుంటూ, విద్యాలయానికి వెళ్లి తరగతి గదిలో కూర్చొనవలసిన అవసరం లేకుండా తమకు ఆసక్తి ఉన్న కోర్సులను పూర్తి చేసుకునే అద్భుత అవకాశాన్ని దూర విద్య విధానం కల్పిస్తున్నది. దూర విద్య పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించడానికి, దూర విద్యలో పలు కోర్సులను చేసిన విజేతల అనుభవాలను తెలుసుకోవడానికి అనువుగా ప్రతి ఏట 31 ఆగస్టు రోజున "ప్రపంచ దూర విద్య దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. నేటి డిజిటల్-ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి దూర విద్య అవసరార్థులకు చక్కటి నాణ్యమైన విద్యను అందించడం ముదావహం.

**దూర విద్యా విధానం ప్రయోజనాలు:**

సాంప్రదాయ తరగతి గదికి వెళ్లకుండా తమ తమ ఇండ్ల నుండి విద్యను నేర్చుకొని,యూనివర్సిటీ పట్టాను పొందగలగడం "దూర విద్య" ప్రసాదించిన వరంగా భావించాలి. వ్యక్తిగత పనులు, ఉద్యోగాలు, ఉపాధులు చేసుకుంటూనే విద్యను కొనసాగించే అవకాశాన్ని వినియోగించుకొని వేల,లక్షల మంది విద్యావంతులు కావడం నేటితరంలో సర్వసాధారణం అయిపోయింది. మనకు అనుకూలంగా, చవకగా, సౌకర్యవంతంగా, అందుబాటులో ఉన్న దూర విద్య ద్వారా ఎంపిక చేసుకున్న కోర్సుల్లో విద్యతో నైపుణ్యాలను కూడా దూర విద్యా విధానం కల్పిస్తున్నది. దూర విద్యా విధానం ద్వారా విదేశీ యూనివర్సిటీల కోర్సులను కూడా మన ఇంట్లో నుంచి పూర్తి చేసే అవకాశాలు నేడు సర్వత్ర అందుబాటులో ఉంటున్నాయి. వయో పరిమితులు లేకుండా కౌమార యువత నుంచి పండు ముసలి వరకు అందరికీ ఈ విద్య అందుబాటులో ఉన్నది. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక యూనివర్సిటీలు దూరవిద్య కోర్సులను నిర్వహిస్తున్నాయి.

**భారత్‌లో దూరవిద్య వ్యాప్తి :**

మద్రాస్ యూనివర్సిటీ 1857లో, 1962లో ఢిల్లీ యూనివర్సిటీ కరెస్పాండెన్స్ కోర్సులను ప్రారంభించాయి.1982లో తొలి సార్వత్రిక విశ్వవిద్యాలయం లేదా ఓపెన్ యూనివర్సిటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో "ఏపీ ఓపెన్ యూనివర్సిటీ" పేరుతో ప్రారంభమైంది. దీనిని 1991లో డా: బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ"గా పేరును మార్చడం జరిగింది. భారత తొలి ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి లేదా విసిగా ఆచార్య డి రాంరెడ్డి సేవలు అందించడం, తదనంతరం ఏర్పాటు చేసిన "ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ"కి కూడా తొలి విసిగా సేవలు అందించడం వల్ల ఆయనను "భారత దూర, సార్వత్రిక విద్య పితామహుడు (ఫాదర్ ఆఫ్ డిస్టెన్స్, ఓపెన్ లెర్నింగ్)"గా పిలవడం జరుగుతోంది.నేటి భారత విశ్వ విద్యాలయాలు పలు రకాలైన యూజీ, పీజీ, డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులను దూరవిద్య విధానంలో అమలు చేస్తున్నాయి ప్రపంచ దూర విద్య దినోత్సవం వేదికగా నేటి యువత తమ కుటుంబ నేపథ్యానికి, వ్యక్తిగత జీవితాలకు అనుగుణంగా దూరవిద్య విధానంలో తమకు నచ్చిన కోర్సులను చేయవచ్చని, సాంప్రదాయ విద్యతో పాటు దూరవిద్య విధానంలో కూడా కోర్సులను పూర్తి చేసే అవకాశం అందుబాటులోకి రావడం సంతోషదాయకం. దూరవిద్య మన ముంగిట నిలిచింది, మనకు ఓ అద్భుతమైన అవకాశాలను తోడ్కొని వచ్చింది, వివిధ కోర్సులను మన ఇంటి గదిలో వడ్డిస్తున్నది. నేటి యువత దూర విద్యను కూడా సద్వినియోగం చేసుకొని తమ విద్యార్హతలను పెంచుకోవడం, ఆకర్షణీయమైన ఉద్యోగాలను, వేతనాలను పొందాలని కోరుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి .

## 30 జమ్మికుంట సభ్యత్వ నమోదు రసీదు అందజేస్తున్న మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య

### మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య

**జమ్మికుంట:**మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య అన్నారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో నియోజకవర్గ మున్నూరు కాపు ప్రతినిధుల తో సమావేశము మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు పుస్తకాలను



ఆ సంఘ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పిడి సునీల్ అందజేశారు.

ఈ సందర్భంగా పొన్నగంటి మల్లయ్య మాట్లాడారు. నియోజక వర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు తమ మండలంలోని అన్ని గ్రామాల మున్నూరు కాపు కుల పెద్దలను సమన్వయం చేసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, సాయిని రవి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాజేందర్, పొన్నగంటి రవికుమార్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు అ ప్పాల రమేష్, వీణవంక మండల అధ్యక్షులు పురం శెట్టి చేరాలు, హుజురాబాద్ మండల అధ్యక్షులు ఆకుల సదానందం, రాష్ట్ర నాయకులు కూరగాయల తిరుపతి, పొన్నగంటి విష్ణు ,కందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ సి ఎస్ టి లపై కౌంటర్ కేసులు నమోదు చేయడం చట్ట విరుద్ధం

### దళితులపై దాడులు జరిగిన వెంటనే పోలీస్ లు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి


**అనంతపురం :**గార్లదిన్నె పోలీస్ స్టేషన్ కేంద్రంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు , దళిత సంఘాల నాయకులు కలిసి సింగనమల సిఐకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిగార్లదిన్నె మండలం కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా రాత్రి దళితులపై దాడులు చేసిన వారి పై కేసు నమోదు చేయాలని సింగనమల సర్కిల్ పరిధిలో ని వివిధ పోలీస్ స్టేషన్లో గత కొన్ని నెలలుగా గ్రామలలో జరిగిన సంఘటనలు పైన ఎస్సీ ఎస్టీల పైన దాడులు ,అవమానాలు జరిగిన వెంటనే సమీపంలోని మండల పోలీస్ స్టేషన్లో బాధితులు అవతలి వ్యక్తుల పైన కంప్లైంట్ ఇస్తున్నారు అయితే పోలీస్ వారు ఎస్సీ ఎస్టీ ప్రజలకు న్యాయం చేయకపోగా తిరిగి వారి మీదే



కౌంటర్ కేసులు నమోదు చేస్తామని దళితులను భయపెట్టడం ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా జరుగుతున్నది (పాత కల్లూరు గార్లదిన్నె, నార్పల , )సింగనమల సర్కిల్ పరిధిలోని మండల స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టును అమలు చేయకుండా పోలీసు వారు కౌంటర్ కేసులతో దళితులను ఇబ్బంది పెట్టడం చట్ట విరుద్ధమని సిఐ కి తెలియజేయడం జరిగింది. సిఐ.స్పందిస్తూ మా దగ్గరికి వచ్చిన కేసులలో మా విచారణలో అవతల వ్యక్తులు కూడా ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా కేసులు కడతాము గాని, ఉద్దేశపూర్వకంగా ఎస్సీ ఎస్టీ అట్టా చట్టాన్ని అవమానించే విధంగా మేము కేసులు కట్టలేదు, దళితులకు అన్ని విధాల న్యాయం చేకూర్చే విధంగా పోలీస్ సిబ్బంది పని చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుల్లాయప్ప ,గార్లదిన్నె ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కదిరప్ప ,భారతీయ భీమ్ సేన వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు పామిడి ఓబులేసు, రాజు ,చంద్రశేఖర్, శ్రీనివాసులు ,గిరిధర్ మారుతి దేవతం రామాంజనేయులు , సుబ్బన్న ,ఓబులేసు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఏ.ఎస్

**అనంతపురం :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు సెప్టెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, ఐఏఎస్ శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఆగస్టు 31, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి



పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే సెప్టెంబర్1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురము వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఎ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వైఎస్సార్సీపీ నేతలను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి



**యల్లనూరు :**యల్లనూరు మండలం వెన్నపూసపల్లి గ్రామానికి చెందిన జడ్పిటిసి బొగాతి ప్రతాప్‌రెడ్డి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకొన్నారు. ఆయనను వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు తెలిపిన వివరాలను తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల్లోకి రావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతారెడ్డి అనారోగ్య కారణంగా చికిత్స పూర్తి చేసుకుని తాడిపత్రిలోని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు.ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షిం చారు.అనంతరం యల్లనూరు మండలం మేడికుర్తి గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకుడు సూర్యనారాయణరెడ్డిని కలిశారు. కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుని, గ్రామంలోని ప్రజల యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పుట్లూరు ఎంపీపీ రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అప్పీల్ చేసుకున్న దివ్యాంగులందరికీ సెప్టెంబర్ ఒకటి, మీ ఇంటి వద్దకే పెన్షన్లు-ఎమ్మెల్యే బండారు శ్రావణి



**అనంతపురం :**దివ్యాంగులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ అప్పీల్ చేసుకున్న వారందరికీ సెప్టెంబర్ ఒకటి నుంచి పింఛన్లు అందించబడతాయని ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఇప్పటికే 8 నెలలుగా పింఛన్లను రీ వెరిఫికేషన్ జరుగుతోంది, పూర్తయినవారిలో అర్హులు ఎవరు అనర్హులు ఎవరు తెలియజేయడం జరిగింది . ఇంకనూ అనర్హుల్లో ఎవరైనా మేము అర్హులమని అప్పీల్ వెళ్లేకి అవకాశం కూడా కల్పించడం జరిగింది అందులో భాగంగా దివ్యాంగులు మీ స్థానిక మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎవరైనా అప్పీల్ చేసుకొని వారు ఉన్నట్లయితే అప్పీల్ చేసుకోవాలి అని తెలియజేయడమైనది, 30 రోజుల్లో గా మీ అప్పీల్ కు సంబంధించి, వైద్యపరమైన పరిశీలన పూర్తయిన తర్వాత తిరిగి పెన్షన్ పునరుద్ధరించబడును ప్రస్తుతం 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్న వారిపై నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆపిల్ చేసుకున్న వారందరికీ పింఛన్లు తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ,ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోంది. ఎవరికీ అన్ద

## ఘనంగా పరిటాల కాంస్య విగ్రహ ఆవిష్కరణపరిటాల కుటుంబంతో మంచి అనుబంధం మాకు ఉంది అమిలినేని






**అనంతపురం :**పెనుగొండలో పరిటాల కాంస్య విగ్రహ ఆవిష్కరణలో సహచర ఎమ్మెల్యే, ఎంపీలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ పెనుగొండ పట్టణంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఆవిష్కరణ చేసిన స్థానిక మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారది, ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ, అమిలినేని సురేంద్ర బాబు, ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరాములు, సిద్దార్థ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.. అక్కడే పరిటాల రవీంద్ర67వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.. మాకు పరిటాల రవీంద్ర కుటుంబంతో చాలా మంచి అనుబంధం ఉందని, సన్నిహిత సంబంధం అప్పటి నుంచి నేటి శ్రీరాములు వరకు కొనసాగుతుందటం చాలా గొప్ప విషయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గుర్తు చేసుకున్నారు

## దివ్యాంగ పింఛన్లు అందుకుంటున్న వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి




**అనంతపురం** :అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో దివ్యాంగులకు పింఛన్లు అందుకుంటున్న వారికి ముఖ్య విజ్ఞప్తి. గత 15రోజులుగా దివ్యాంగ పింఛన్లు రద్దు చేశారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. దివ్యాంగుల పింఛన్లు అందుకుంటున్న వారికి రాష్ట్ర వ్యాప్తంగా పునః పరిశీలన కోసం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 40శాతం కంటే తక్కువగా ఉన్న వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. వీరు అప్పీలు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇప్పటికే చాలా మంది అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం, రూరల్ ఎంపీడీఓ కార్యాలయాల్లో అప్పీలు చేసుకున్నారు. వీరందరికీ సెప్టెంబర్ 1వ తేదిన యధావిధిగా పింఛన్లు అందుతాయి. అయితే ఇంకా అప్పీలు చేసుకోని వారు ఇవాళ అంటే ఆగష్టు 30, శనివారం సాయంత్రం 5గంటల లోపు నగరపాలక సంస్థ, ఎంపీడీఓ కార్యాలయాల్లో అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఎవరైతే అప్పీలు చేసుకుంటారో వారికి 1వ తేది యాధావిధిగా పింఛన్లు అందుతాయి. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాఅన్నారు

## ఈ కేవైసీ చేయించుకోవాలి : పి బుచ్చిరాజు



**అల్లూరు జిల్లా :** వంట గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి, అడ్డతీగల జిసిసి గ్యాస్ ఏజెన్సీ ఇంచార్జ్ బుచ్చిరాజు శుక్రవారం ప్రకటనల్లో కోరారు. అడ్డతీగల, రాజవొమ్మంగి, వైరామవరం, గంగవరం, మండలాల్లో మొత్తం 19,120 మంది లబ్ధిదారులు ఉండగా 3,272 మంది ఇంతవరకు ఈ కేవైసీ చేయించు కోలేదన్నారు. సమీపంలో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. సబ్సిడీ కోసం ఈ కేవైసీ తప్పనిసరి అన్నారు.

## జాతీయ ఎస్టీ సంక్షేమ సమావేశంలో రంప ఎమ్మెల్యే : శిరీష దేవి



**అల్లూరి జిల్లా వార్తలు:31:** ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ శుక్రవారం జరిగిన జాతీయస్థాయి ఎస్టి సంక్షేమ సమావేశానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి హాజరయ్యారు. రాష్ట్రంలోని గిరిజన సమాజానికి ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కల్పించడం పై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది అని ఆమె తెలిపారు.

## వేగంగా నిర్మాణాలు పూర్తి చేయండి :ITDA PO



**అల్లూరి జిల్లా :**రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఐటీడీఏ పీవో సింహాచలం గురువారం సమీక్ష నిర్వహించారు. రంపచోడవరం లో డివిజన్లో వివిధ గ్రామాల్లో గిరిజనులకు నిర్మిస్తున్న పక్కా గృహాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలకు రోడ్లు నిర్మాణం సాగునీటి, ఆనకట్ట లకు, కాలువలకు, రిపేర్లుసకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

# చెన్నంపల్లి వినాయక నిమజ్జనం వివాదం ఘటనపై డీఎస్పీ వెంకటేశులు, సీఐ పుల్లయ్య ప్రెస్ మీట్



**అనంతపురం :**అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలంలోని వినాయక నిమజ్జనం సందర్భంగా చెన్నంపల్లి గ్రామంలో నిమజ్జనం త్వరగా పూర్తిచేయాలని పోలీసులు ఎస్సీ కాలనీ వాసులకు చెప్పారని డిఎస్పీ తెలిపారు. అయితే ఇద్దరి యువకులు పోలీసులపై రంగులు చల్లడం ఆపై పోలీసుల కాలర్ పట్టుకోవడంతో ఆత్మరక్షణ లో భాగంగా పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకోవడానికి యత్నించారు. దీంతో గ్రామంలో మహిళలు కొందరు ప్రజలు పోలీసులను అడ్డుకున్నారనీ తెలిపారు. అంతేతప్ప పోలీసులు ఉద్దేశపూర్వకంగా ఎవరిపైన దాడి చేయలేదని చెప్పారు. చెన్నంపల్లి గ్రామం అత్యంత సమస్య ఆత్మకమైన గ్రామం కావడంతో గొడవలు జరగకుండా పోలీసులు త్వరగా నిమజ్జనం చేయాలని కోరారు తప్ప అందులో ఎస్సీలపై దళితులపై దాడి చేయాల్సిన అవసరం పోలీసులకు లేదని చెప్పారు. ఈ ఘటన పైన విచారణ చేస్తున్నామని కొందరు వ్యక్తులు అబద్ధపు ప్రచారాలు, అసత్యాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారని తెలిపారు. పోలీసుల ప్రతిష్ట దెబ్బతినే విధంగా ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని నిజ నిజాలు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

# సింగనమల క్రాస్ (మరువ కొమ్ము) రామ్ చరణ్ యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

**అనంతపురం :**అనంతపురం జిల్లా సింగనమల క్రాస్ లో 9వ శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రామ్ చరణ్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల క్రాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామ్ చరణ్ యాదవ్ తెలిపారు అలానే అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ హాజరయ్యారు అనంతరం స్వామివారి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ వారం అన్నదాన దాత స్వామి వారి భక్తుడు సింగనమల మండలం పెద్దమట్ల గొంది గ్రామానికి చెందిన డ్రైవర్ కాయల సంజీవుల యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారు



సింగనమల బోయ రుషింగ్ ముద్రాజు, కుమ్మర గురుస్వామి, శివపురం గ్రామ పత్రా, రాముడు, పత్రా ప్రసాదు,వడ్డే ఆదినారాయణ,పూజారి నారాయణస్వామి, కాయల రమణయ్య యాదవ్, గురుస్వామి, నగేష్, ఆది ,ముత్యాలు,నరేష్, ఆటో



రుషింగమయ్య, గంగరాజు బెస్త శివ, నల్లప్ప ఎర్రి స్వామి శంకర్,రఫీ అనంతపురం మళ్ళీ,సహిన,స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురంలో ఘనంగా పరిటాల జయంతి



**అనంతపురం :**మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఘాట్ వద్ద పరిటాల రవికి ఇష్టమైన ఆహారాన్ని పెట్టారు. కాసేపు మౌనం పాటించారు. పరిటాల రవి బ్రతికిన రోజులను గుర్తు చేసుకొని కుటుంబ సభ్యులు ఉద్వేగానికి గురయ్యారు. ఆ తర్వాత గ్రామంలో ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పరిటాల ఘాటు వద్ద ఘనంగా నివాళు లర్పించారు. పరిటాల రవి మరణించి 20 ఏళ్లు గడిచినా ఇప్పటికి ఈ స్థాయిలో అభిమానిస్తున్నారంటే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు, పోరాటాలే కారణమని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల రవి ఆశయ సాధన కోసం తామంతా కృషి చేస్తామని ప్రాంతంలో నీటి సమస్య లేకుండా చేయడమే తన లక్ష్యమన్నారు. అభిమానులు జై పరిటాల రవి, జోహార్ పరిటాల రవి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## వైయస్సార్ పార్టీ బుక్కరాయసముద్రం మండల ఎస్సీ సేల్ కన్వీనర్ గా బండారు మారుతి



**బుక్కరాయసముద్రం :** వైయస్సార్సీపి పార్టీలో కష్టపడి నా ప్రతి ఒక్కరిని గుర్తించి సమోచిత స్థానం కల్పించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బండారు మారుతి పేర్కొన్నారు అనంతపురం జిల్లా సింగనమల నియోజవర్గం బుక్కరాయ సముద్రం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బండారు మారుతి వైఎస్ఆర్సిపి పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ గా నియమించడం జరిగింది ఈ సందర్భంగా బండారు మారుతి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తమపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి సింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## ఎడవల్లిలో పొలం పిస్తుంది కార్యక్రమం




**ఏలూరు జిల్లా** :లింగపాలెం మండలం మెడవల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా లింగపాలెం వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్ ముఖ్యంగా రైతులను నానో ఎరువు మందులు వాడాలని. యూరియాలో కూడా అదేవిధంగా నాత్రజని ఉంటుందని తెలియజేశారు అదేవిధంగా భాస్ప బ్యాక్టీయారీ మరియు సోడా మనోజ్ జీవన ఎరువులను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ గణేష్ వి ఏ ఏ అజయ్. చలికని కృష్ణారావు. తీసిన చిట్టి రమణయ్య ఉలాస. సుబ్బారావు. తదితర రైతులు పాల్గొన్నారు

## దివ్యాంగ పింఛన్లు తీసుకుంటున్న వారికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విజ్ఞప్తి



**అనంతపురం** :కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దివ్యాంగ పింఛన్లు అందుకుంటున్న వారికి ముఖ్య విజ్ఞప్తి. గత 15రోజులుగా దివ్యాంగ పింఛన్లు రద్దు చేశారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. దివ్యాంగుల పింఛన్లు అందుకుంటున్న వారికి రాష్ట్ర వ్యాప్తంగా పునఃపరిశీలన కోసం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 40శాతం కంటే తక్కువగా ఉన్న వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. వీరు అప్పీలు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇప్పటికే చాలా మంది మున్సిపాలిటీ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయాల్లో అప్పీలు చేసుకున్నారు. వీరందరికీ సెప్టెంబర్ 1వ తేదిన యధావిధిగా పింఛన్లు అందుతాయి. అయితే ఇంకా అప్పీలు చేసుకోని వారు ఇవాళ అంటే ఆగష్టు 30, శనివారం సాయంత్రం 5గంటల లోపు మున్సిపాలిటీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఎవరైతే అప్పీలు చేసుకుంటారో వారికి 1వ తేది యాధావిధిగా పింఛన్లు అందుతాయి. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారుద

## సింగనమల నియోజవర్గం బూత్ కమిటీ వింగ్ అధ్యక్షునిగా మాజీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి





**గార్లదిన్నె :** తిమ్మంపేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు ఓబిరెడ్డి నీ వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మరియు సింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు సింగనమల నియోజకవర్గం బూత్ కమిటీ వింగ్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు ఈ పదవిని కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్సా ర్సీపి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డికి డాక్టర్ సాకే శైలజనాథకు కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని ఓబిరెడ్డి తెలియజేశారు.

## నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాధులు





**యాడికి :**మండల కేంద్రమైన యాడికి నందు గణేష్ నిమజ్జనం వేడుక శనివారం ఉదయం ప్రారంభమై గ్రామం అంత ప్రధాన రహదారి వెంబడి భక్తుల కోలాటాల నడుమ గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో మార్మోగిన వీధులు, డప్పులు మోతతో ఆనందాల మధ్య గణనాథులు గంగమ్మ ఒడికి తరలి వెళ్లాయి. దారి పొడవునా భక్తులు నృత్యం చేస్తూ పూలతో స్వామి వారికి వీడ్కోలు పలికారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, సిఐ ఈరన్న నేతృత్వంలో పోలీసు సిబ్బంది ఊరేగింపులో ఎక్కడ గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా నిమజ్జనం వేడుక జరగడానికి పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. గ్రామ ప్రజలు,పర్యావరణ కానీ కలవకుండా మట్టి విగ్రహాలను పెట్టి సాంప్రదాయత రంగుల్ని వాడి పకృతికి హాని చెయ్యకుండా భక్తిశ్రద్ధలతో గ్రామమంతా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేసి గణనాథుని ఆశీస్సులు పొంది గ్రామమంతా పండుగ వాతావరణం తలపిస్తోంది,ప్రజలందరూ వినాయకుని చవితి జరుపుకుంటారు.

# జర్నలిస్టు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనది

**సమాజసేవ చేసే జర్నలిస్టులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి.**
**పేటలో జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.**







**నారాయణపేట్ జిల్లా** /జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతయుతమైనదని, ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయూ) ఆధ్వర్యంలో నారాయణపేట లైన్స్ క్లబ్, హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీ నేత్రా సనత్ నగర్ వారి సహకారంతో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్ లో శనివారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నలుగురు వైద్య నిపుణులతో కూడిన 12 మంది మలక్ పేట్ యశోద ఆస్పత్రి వైద్య బృందం ఇక్కడికి వచ్చి జర్నలిస్టులకు, వారి కుటుంబీకులకు వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఇదో అద్భుత కార్యక్రమమని ఐజేయూ యూనియన్ సభ్యులను ఆమె అభినందించారు. జర్నలిజం అనేది ఒత్తిడి తో కూడుకున్న వృత్తి అని, వార్తా సేకరణలో నిమగ్నమై సమయానికి తినకుండా జర్నలిస్టులు పని చేస్తారని, ఇలాంటి శిబిరాల సమయంలో వారు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గుండె కు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు.జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలు ఇవ్వాలని తెలిపారు. ఫోర్త్ ఎస్టేట్ లో (శాసన సభ, కార్య నిర్వాహక శాఖ, న్యాయ వ్యవస్థ) మీడియా నాలుగవది అని ఆమె గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది చాలా బాధ్యతతో చేసే పని అన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా మిగతా మూడు వ్యవస్థలు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అని చూస్తుందన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ఏదైనా రుగ్మత వచ్చినప్పుడే హాస్పిటల్ కు వెళ్తారని, కానీ అలా కాకుండా ఆరు నెలలు,లేదా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో మెన్ పవర్, వెహికల్ పవర్ ఉంటాయన్నారు. శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని, దానికి పరీక్షలు అవసరమన్నారు. ఈసీజీ, టు డీ ఇకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జర్నలిస్టులతో పాటు వారి కుటుంబీకులు పరీక్షలు చేసుకోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. ఒకప్పటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టులు ఉచిత సేవ చేస్తూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా కేవలం పేరు కోసం వార్తలు ఇస్తుంటారని తెలిపారు. ఇదో పవిత్రమైన వృత్తి అని, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నారాయణపేటలో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.సోషల్ మీడియా ప్రాబల్యం ఎక్కువైందని నిజా నిజాలు తెలియకుండా వార్తలను వ్యాప్తి చేస్తున్నారన్నారు. జర్నలిజం నైతిక విలువలను కాపాడుకునేందుకు వచ్చే నెల జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జర్నలిస్టు లు ఆరోగ్యంగా ఉంటేనే మంచి వార్తలు ఇవ్వగలుగుతారని, లేకపోతే మైండ్ పనిచేయదన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంపై దృష్టి పెడితే విజయం సాధించవచ్చునీ అన్నారు. సేవా దృక్పథంతో సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శిబిరంలో మొత్తం 350 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లాలో జర్నలిస్టుల పరంగా చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకైనా జిల్లా కలెక్టర్ ఎస్పీలు సహకారం ఉంటుందని తమ యూనియల్ సభ్యులు చెబుతుంటారని, ఇకపై తమ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు కూడా కలెక్టర్ ఎస్పీలు సహకారం అందించాలని మధు గౌడ్ కోరారు. శిబిరానికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు, మలక్ పేట్ యశోద ఆస్పత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతోపాటు మిగతా ముఖ్యులను యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. చివరగా కలెక్టర్, ఎస్పీ కలిసి శిబిరంలో ఏర్పాటుచేసిన ఈసీజీ టుడి ఇకో పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించి, శిబిరంలో ఉన్న మిగతా అన్ని వైద్య పరీక్షల కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎంఏ రషీద్, టి యు డబ్ల్యూ జే ఐజే యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోయిలకొండ నారాయణరెడ్డి, శివశంకర్, యూనియన్ వైద్య విభాగ కన్వీనర్ గద్వాల సంజీవ్ కుమార్, సభ్యులు నక్క శ్రీనివాస్, గణప రఘు, రాజేష్ కుమార్, సులిగం సురేష్ కుమార్ తో పాటు యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం

**వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**



**రాజేంద్రనగర్, ఆగస్ట్ 30.** వృద్ధాప్య పింఛన్లు పెంచకుంటే 50 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ శంషాబాద్ మండలం ఇంచార్జ్ కొత్తూరు రమేష్ మాదిగ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శనివారం ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు హామీలను విస్మరించారని అడిగితే ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులు వృద్ధులు వృద్ధాప్య చేయూత పింఛన్దారుల పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మంది పింఛన్ దారులు ఉన్నారని, పెన్షన్లు పెంచకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అనుసరిస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ గత మూడు నెలలుగా పోరాటం మొదలైందని పెన్షన్ దారులకు పెంచుతామన్నా పెన్షన్ పెంచకుండా పబ్బం గడుపుతుందని అన్నారు. ప్రభుత్వం పెన్షన్ దారుల పట్ల ఇదే ధోరణి అనుసరిస్తే వచ్చే నెలలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ, కవ్వగుడ అధ్యక్షుడు మంగళారం రఘు మాదిగ, రవి మాదిగ, కర్నూల్ నారాయణ, రజక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోత్కూల గూడ గ్రామంలో ఘనంగా విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు

**ఆ ఏకదంతునికి ఘనంగా నాలుగవ రోజు పూజ కార్యక్రమాలు**
**గణపతి పూజ నిర్వహించిన గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**
**పాల్గొన గ్రామ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు**





**షాద్ నగర్ ఆగస్ట్ 30:**వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో గల శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు దంపతులు, మహేష్ దంపతులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు పూజా కార్యక్రమాలు రాఘవ పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఆ గణపయ్యను స్మరిస్తూ ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు ఆయన చల్లని చూపులు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని. నవరాత్రి ఉత్సవాలను ఇలాంటి విగ్నాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పూజలు జరగాలని అలాగే మంచి వర్షాలు కురుస్తున్న ఈ శుభ సందర్భంలో పచ్చని పాడిపంటలతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని మనసా వాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూల గూడ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు,సీనియర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నేతలు రమేష్, నరసింహ, యాదగిరి,శంకర్, నాగేష్,మల్లయ్య, భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలో పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో ఒక భాగం కావాలి

**ప్రస్తుత పరిస్థితుల్లో చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు కూడా చాలా అవసరం**
**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చదరంగం కోచ్ వానరసి జగన్ కు సన్మానం**
**సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు**









**షాద్ నగర్ ఆగస్ట్30:**ప్రస్తుత సమాజ పరిస్థితులలో విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం అంటూ, క్రీడల వలన మానసిక శక్తితో పాటు, శారీరక శక్తి కూడా పెరుగుతుందని, క్రీడలలో విజయం సాధిస్తే క్రీడాకారుల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని, క్రీడలలో నైపుణ్యం సంపాదించుకుంటే ఒక మనిషి ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, చదరంగం ఆడటం వలన మానసిక శక్తి మరింత బలపడుతుందని, జ్ఞాపకశక్తి బాగా పెరిగి చదువులో ఉన్నతంగా ఉంటామని, పోటీ పరీక్షలను తట్టుకొని విజయం సాధించే దిశగా పయనిస్తామని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ అన్నారు. ఈరోజు హాకీ దిగ్గజం ధ్యానచంద్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని షాద్నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, కళాశాల పూర్వ విద్యార్థి షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ను ఆత్మీయంగా శాలువతో సన్మానించి సత్కరించారు. క్రీడాకారులకు సమాజంలో ఒక మంచి గుర్తింపు ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడలను కూడా నేర్చుకుని, క్రీడల్లో నైపుణ్యం సంపాదించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. క్రీడా అధ్యాపకురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థుల కోసం చెస్, క్యారమ్స్, వాలీబాల్, కో,కో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడల్లో పోటీలు అద్భుతంగా తమ ప్రతిభ చాటారు. అనంతరం విజేతలకు విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రిన్సిపల్ కమలా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహవంతమైన క్రీడా స్ఫూర్తిని రగిలించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జయపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం.

**నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో**



**నర్సింహులపేట:** మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలం లోని జయపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి మండల సమన్వయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి యాకన్న, ఉపేందర్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ బేతమల్ల వెంకన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవీలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలకుర్తి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు నెలకార్తి అశోక్ రెడ్డి,నేలకుర్తి రామచంద్రారెడ్డి, సీతారాములు భద్రయ్య చుక్క వెంకన్న చుక్క వెంకన్న, మందుల ఎంకన్న రాస మల్ల వెంకన్న, బొల్లం శ్రీనివాస్ నకిరేకంటి నాగరాజు, గండి వెంకన్న యకయ్య, మల్ల రెడ్డి బిక్షం రెడ్డి, గోపాల్ రెడ్డి మురళి మధు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమం కు హాజరు అయిన సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్



**ములుగు జిల్లాతేదీ, 30, 08, 2025** ITDAఏటూరునాగారం కార్యాలయం లో అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ అధికారి కోరం క్షేత్రయ్య, సీనియర్ అసిస్టెంట్ దుర్గయ్య లు పదవి విరమణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ గారు హాజరు అయి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం చెర్ప రవీందర్ మాట్లాడుతు పదవి విరమణ సహజం అని అన్నారు. ఈ కార్యక్రమం లో కుర్సం రవి సౌలం రాంబాబు చేర్ప వీరమోహన్ రావు పులి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# డీ ఎల్ ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**లాభాల వాటాలో 5000 ఇచ్చిన ఇప్పించిన ఘనత ఐ ఎన్ టీ యూ సీ దే**
**ఐఎన్టీయూసీ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



**ఖమ్మం జిల్లా ఆగస్టు 30)** కొత్తగూడెం,సింగరేణి : డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని కే జి ఎం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. శనివారం జీకే ఓసి లో డిఎల్ఆర్ ఉద్యోగులను రజాక్ కలిశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి లాభాల వాటాలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఐదువేల రూపాయల ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ దే అని గుర్తు చేశారు. ఇంకా మెరుగైన వాటా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ఐ ఎన్ టి యు సి యూనియన్ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, భీముడు,పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య ఓన్లీ వసంత్ రవీందర్ లక్ష్మణ్ రాజు దుర్గా సింగ్, పిట్ట శీను, ఎం శీను, కుమారి,పెద్దక్క,లక్ష్మీ,అమృల్లా తదితరులు పాల్గొన్నారు.

# మండపాల్లో ఘనంగా పూజలు అందుకుంటున్న గణపయ్య

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఆగస్ట్ 30,** పురపాలక పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఘనపయ్య మండపాల వద్ద పూజలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి శుక్రవారం జరిగిన పూజ కార్యక్రమాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని శుక్రవారం యాదవ్ బస్తి, జండా చౌరస్తా, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఘనపయ్య మండపాల వద్ద పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని మండపాల వద్ద ఆధ్యాత్మిక భావం నెలకొందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# సౌదా కంపెనీకి వి కే ఓ సి జేఏసీ నాయకులు వినతి పత్రం

**కంపెనీలో పాత కార్మికులను అందరినీ తీసుకోవాలని జేఏసీ నాయకుల డిమాండ్..**



**( సింగరేణి ప్రతినిధి ఆగస్టు 30)** ఓసి ఓబి వర్క్ టెండర్లో స్థానిక పాత కార్మికులు మరియు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించవలెనని . ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏజెన్సీ జేఏసీ యూనియన్స్ గౌరవపూర్వకంగా కంపెనీ వికి 7 ఓ సి ఓ బి వర్క్ టెండర్ రావడం ఒక శుభపరిణామంగా భావిస్తున్నాము. అని జేఏసీ నాయకులు ఈ సందర్భంలో, గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పనిచేసిన పాత కార్మికులందరినీ ఒకేసారి తిరిగి పనిలోకి తీసుకోవాలని జయసి నాయకులు కోరాడు జరిగింది. అలాగే, పాత కంపెనీలో పనిచేసిన కార్మికులను జాయిన్ చేసుకున్న తర్వాత ఇంకా ఏమైనా ఖాళీలు మిగిలి ఉంటే, సింగరేణి విశ్రాంతి కార్మికుల కుమారులు, అలాగే %బా.జ%. ప్రభావిత ప్రాంతాల్లో ఇల్లు. స్థలాలు కోల్పోయిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిందిగా ప్రత్యేకంగా కోరుతూ డిమాండ్ చేశారు. కంపెనీ మాన్ పవర్ తీసుకునేటప్పుడు జేఏసీ నాయకులకు తెలియజేయవలసిందిగా కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శంకుమార్ ప్రశాంత్, శివ శంకర్, గుండా శ్రీనివాస్, గుండా రమేష్, కిషోర్, సతీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# చిన్నస్వామి వద్ద తొక్కిసలాట ఘటన

## • మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.

# రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ గుడ్ బై!



రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన అదనపు బాధ్యతలను స్వీకరించేందుకు ద్రవిడ్ నిరాకరించినట్లు పేర్కొంది. రాహుల్ ద్రవిడ్ అందించిన సేవలకు రాజస్థాన్ రాయల్స్ కృతజ్ఞతలు తెలిపింది. పింక్ జెర్సీలో మీ ఉనికి యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులకు కూడా స్ఫూర్తినిచ్చింది. మీరు ఎప్పటికీ ఒక రాయల్. మీ సేవలకు ధన్యవాదాలు'అనే క్యాప్షన్‌తో వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేసింది. మరో పోస్ట్‌లో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసిందని పేర్కొంది. 'రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. రాహుల్ చాలా ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్ ప్రయాణంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం ఒక తరాన్ని ప్రభావితం చేసింది. జట్టులో బలమైన విలువలను నింపింది. ఫ్రాంచైజీ సంస్కృతిపై చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ నిర్మాణ సమీక్షలో భాగంగా.. రాహుల్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కానీ ఆయన అందుకు నిరాకరించారు. రాజస్థాన్ రాయల్స్‌తో పాటు ఆటగాళ్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.'అని పేర్కొంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 46 మ్యాచ్‌లు ఆడిన ద్రవిడ్.. గతేడాది హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. ఐపీఎల్‌లో కోచ్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. అతని పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు వేటుకు గురైన రెండో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

## స్పెషల్ ఆఫర్ ఇచ్చిన బీసీసీఐ




టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు.

# ప్రో కబడ్డీ చీఫ్ గెస్ట్‌గా వైభవ్




2025 ప్రో కబడ్డీ సీజన్ 12 ఘనంగా ప్రారంభమైంది. విశాఖపట్టణం వేదికగా తొలి అంచె పోటీలు జరగనున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గ్రాండ్‌గా ఓపెనింగ్ సెర్మనీ జరిగింది. ఈ సెలబ్రేషన్స్‌కు ఐపీఎల్ సంచలనం 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రమే వచ్చిన వైభవ్‌కు, నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అయితే మ్యాచ్ ప్రారంభానికి ముందు వైభవ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. అందరి చూపును 14ఏళ్ల వైభవ్ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే కబడ్డీ మ్యాట్‌పై బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ప్లేయర్స్‌తో కలిసి సరదాగా కాసేపు కబడ్డీ కూడా ఆడి ఆకట్టుకున్నాడు. అనంతరం వైభవ్ సూర్యవంశీ చేతుల మీదుగా ఈవెంట్ ప్రారంభం అయ్యింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ కార్యక్రమంలో కబడ్డీ లెజెండరీ ప్లేయర్ పర్‌దీప్ నర్వాల్‌ను సన్మానించారు. కాగా పర్‌దీప్ ప్రో కబడ్డీ లీగ్ చరిత్రలోనే 1801 రైడ్ పాయింట్లు సాధించి, ఈ టోర్నీలో అత్యధిక రైడ్ పాయింట్లు సాధించిన ప్లేయర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. 2025 ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేశాడు. 14ఏళ్ల 23 రోజులకే ఐపీఎల్‌లో డెబ్యూ మ్యాచ్ ఆడాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ బిహారీ ప్లేయర్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ బాది ఆశ్చర్యపర్చాడు. దీంతోనే ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన, అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. కాగా, ఈ సీజన్‌ను తెలుగు టైటాన్స్ ఓటమితో ఆరంభించింది. తమిళ్ తలైవాస్‌- తెలుగు టైటాన్స్ జట్ల మధ్య ఈ సీజన్ ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ జట్టు 38- 35 తేడాతో తెలుగు టైటాన్స్‌ను ఓడించింది.



# సల్మాన్ నిజామ్ పరుగుల సునామీ

మన దేశంలో టాలెంటుకు కొరత లేదు. ఈ దేశంలో ప్రతిరోజూ కొత్త కొత్త స్టార్లు వెలుగులోకి వస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రాష్ట్రాలలో టీ20 లీగ్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ పరుగుల సునామీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ బ్యాటింగ్ తుఫాను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టి ఒక రికార్డు సృష్టించాడు. దీంతో ఒకే ఓవర్‌లో 40 పరుగులు రాబట్టాడు. కేరళ క్రికెట్ లీగ్‌లో అదానీ తిరువనంతపురం రాయల్స్, కలికట్ గ్లోబ్‌స్టార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులకు ఒక అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఎదురైంది. కలికట్ గ్లోబ్‌స్టార్ జట్టు 18 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 115 పరుగులు మాత్రమే చేసింది. ఆ సమయంలో 13 బంతుల్లో 17 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్న సల్మాన్ నిజార్‌పై అందరి ఆశలు నిలిచాయి. 19వ ఓవర్‌లో సల్మాన్ మొదట 5 సిక్స్‌లు కొట్టి, చివరి బంతికి ఒక పరుగు తీసుకున్నాడు. ఆ తర్వాత చివరి ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఓవర్‌లో ఒక నోబాల్, వైడ్ కూడా ఉన్నాయి. ఈ విధంగా ఒకే ఓవర్‌లో ఏకంగా 40 పరుగులు వచ్చాయి. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టాడు. ఈ రెండు ఓవర్లలో మొత్తం 71 పరుగులు వచ్చాయి. దీంతో అతని జట్టు 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. సల్మాన్ కేవలం 26 బంతుల్లోనే 86 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు. సల్మాన్ నిజార్ తన 86 పరుగుల ఇన్నింగ్స్‌లో మొత్తం 12 భారీ సిక్స్‌లు కొట్టాడు. ఈ కేరళ క్రికెట్ లీగ్ 2025 సీజన్‌లో సల్మాన్ విధ్వంసం క్రియేట్ చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా అతను 26 బంతుల్లో అజేయంగా 48 పరుగులు, 34 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇదే సీజన్‌లో మరోసారి అతను 44 బంతుల్లో 77 పరుగులు కూడా చేశాడు.

# ఆసియా కప్ మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పు




ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఇందులో ఆసియాలోని 8 జట్లు తలపడనున్నాయి. అయితే, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఆసియా కప్ మ్యాచ్‌ల సమయాలలో ఒక ముఖ్యమైన మార్పు చేశారు. ఈ టోర్నమెంట్ యూఏఈ (దుబాయ్)లో జరుగుతుంది. నిజానికి, ఈ మ్యాచ్‌లు యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, పగటిపూట ఎక్కువగా వేడిగా ఉండటం వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా, అంటే సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. ఆసియా కప్ 2025 ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పు కారణంగా, భారత్‌లో ఈ మ్యాచ్‌లను రాత్రి 8 గంటల నుంచి ప్రత్యక్షంగా చూడవచ్చు. యూఏఈలో సెప్టెంబర్ నెలలో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ వేడి నుంచి ఆటగాళ్లకు కాస్త ఉపశమనం లభించడానికి మ్యాచ్ సమయాన్ని అరగంట పెంచారు. క్రికెట్ బోర్డు ఈ సమయాన్ని మార్చాలని బ్రాడ్‌కాస్టర్స్‌ను కోరింది. ఆ తర్వాత భరించలేని వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి.

# అల్లు అరవింద్ ఇంట విషాదం

## అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత

## భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు





అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన

వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.

# ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

## విడుదల కోసం అభిమానుల ఆసక్తి




స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

# యూఎస్‌లో 'ఓజీ' సెన్సేషన్...

## రిలీజ్‌కు ముందే రికార్డుల మోత



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, యువ దర్శకుడు సుజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ఓజీ' అమెరికాలో సంచలనాలు నమోదు చేస్తోంది. ఈ మూవీకి అత్యంత వేగంగా ఐదు లక్షల డాలర్ల ( (సుమారు రూ. 4.15 కోట్లు) )కు పైగా ప్రీమియర్స్ ప్రీ సేల్స్ జరిగినట్లు మేకర్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. "క్షణక్షణమొక తల తెగి పడెలే" అంటూ టైటిల్ సాంగ్‌లోని లిరిక్‌ను షేర్ చేసింది. కాగా, ఈ మూవీ సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుండగా ముందు రోజే (సెప్టెంబర్ 24న) అమెరికాలో ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు. డీవీవీ దానయ్య ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో పవన్ సరసన కథానాయికగా ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తుండగా.. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, నారా రోహిత్ కు కాబోయే భార్య సిరి లేళ్ల లాంటివారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమన్ బాణీలు అందిస్తున్నారు.

# అటవీ నేపథ్యంలో అద్భుత ప్రేమ కథ



బబుల్‌గమ్ సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల, తన అప్ కమింగ్ మూవీ 'మోగ్లీ 2025'లో పూర్తిగా భిన్నమైన పాత్రలో నటిస్తున్నారు. తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 పోస్టర్లు, పుట్టినరోజు స్పెషల్ గ్లింప్స్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'ది వరల్డ్ ఆఫ్ మోగ్లీ' గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. గ్లింప్స్ నాని వాయిస్‌తో ప్రారంభమవుతుంది. 2025 లో అటవీ నేపథ్యంలో జరిగే ప్రేమకథను అద్భుతంగా చూపించారు. దర్శకుడు సందీప్ రాజ్ ప్రేమకథను ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో ఫ్రెష్ విజువల్స్, హత్తుకునే ఎమోషన్స్‌తో అద్భుతంగా తెరకెక్కించారు. రోషన్ కనకాల రగ్గడ్ ఇంటెన్స్ అవతార్‌లో



# మీనాక్షి జోరు జీరోకి దగ్గరలో!

టాలీవుడ్ కి ఉవ్వెత్తున దూసుకొచ్చింది మీనాక్షి చౌదరి. తొలి సినిమా ఇచట వాహనములు నిలుపరాదుతో డీసెంట్ హిట్ అందుకుంది. ఆ సినిమా రిలీజ్ కు ముందే అమ్మడిలో ప్రతిభను గుర్తించిన గురూజీ త్రివిక్రమ్ సక్సెస్ అవుతుందని ముందే జోస్యం చెప్పారు. ఆయన అన్నట్లుగానే సక్సెస్ అయింది. వరుస అవకాశాలతో బిజీ నటిగా మారింది. గుంటురు కారంలో సెకెండ్ లీడ్ ఛాన్స్ ఇచ్చి గురూజీ సైతం ప్రోత్స హించారు. అంతకుముందే హిట్ ది సెకెండ్ కేస్ తో మరోహిట్ ఖాతాలో వేసుకుంది. అదే సమయంలో కోలీవుడ్ లో కోలై చిత్రంతో లాంచ్ అయింది. అక్కడా అనుకున్నట్లుగా అవకాశాలు బాగానే వరించాయి. ఆరంభంలో దళపతి విజయ్ సరసన ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లో ఛాన్స్ అందు కుంది. మొత్తంగా గత ఏడాది ఆరు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. కానీ వాటిలో విజయాలెన్ని అంటే? ఒకటి రెండే కనిపిస్తున్నాయి. మరి ఈ వైఫల్యాలు మీనాక్షి జోరుకు బ్రేక్ లు వేసాయా? ఆజోరు జీరోకి కూడా పడిపోయే అవకాశం ఉందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం తో బ్లాక్ బస్టర్ అందుకుంది. అదీ సెకెండ్ లీడ్ లోనే. సినిమా పెద్ద విజయం సాధించినా? చేతిలో కొత్త సినిమాలైతే ఏవీ కనిపించలేదు. ప్రస్తుతం అనగనగా ఒక రోజు అనే సినిమా చేస్తోంది. ఈ సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. ఇది మీనాక్షి కెరీర్ లో ఏమాత్రం ఊహించనది. అమ్మడు స్పీడ్ కు స్టార్ లీగ్ లో చేరడం పెద్ద పనిగా కనిపించలేదు. సక్సెస్ తో వచ్చిన గుర్తింపు..పెర్ఫార్మర్ కావడంతో? ఆ ట్యాలెంట్ తో స్టార్ లీగ్ ఈజీ అనుకున్నా? చేతిలో ఛాన్సులు లేకపోవడం అన్నది వెనక్కి లాగుతోంది. మరి అమ్మడు ఈ దశను ఎలా దాటుంతుందో చూడాలి. ప్రస్తుతం నాయికల మధ్య పోటీ ఎలా ఉంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ట్యాలెంట్ తో పాటు అదృష్టం కూడా ఉంటేనే అవకాశాలు వస్తున్నాయి. పైగా మీనాక్షి చౌదరి కొన్ని పరిమితులతోనే నటిగా కొనసాగుతోంది. గ్లామర్ పాత్రలకు తొలి నుంచి దూరంగానే ఉంది. ఆ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోయింది. మరి ఇప్పుడు ఛాన్సులు లేని వేళ సడలింపు ఇస్తుందా? ఇచ్చినా ఇండస్ట్రీ కొత్త చాన్సులు కల్పిస్తుందా? అన్నది వేచి చూడాలి.

